

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY ది తెలుగు దినపత్రిక


అవినీతి అంతం - మా పంతం



కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 285 సోమవారం, నవంబర్ 02 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

అర్హతలపై అనుమానాలున్నా క్రమబద్ధీకరణ.. ఇంటర్ శాఖలో మరో 67 మంది వ్యవహారం

- అనుమానాస్పద అధ్యయన కేంద్రాల ధ్రువపత్రాలతో విద్యార్హతలపై ప్రశ్నలు
- మొదటి జాబితాలో 37 మంది తర్వాత తాజాగా మరో 67 మంది వ్యవహారం
- ఇతర రాష్ట్రాల పేరుతో నడిచినట్లు ఆరోపణలు ఉన్న కేంద్రాలపై పరిశీలన లోపం
- ధ్రువీకరణ బాధ్యత ఉన్న అధికారుల పనితీరుపై తీవ్ర ఆరోపణలు
- అర్హతల పరిశీలన లేకుండానే క్రమబద్ధీకరణ చేశారంటూ విమర్శలు
- 67 మంది క్రమబద్ధీకరణపై సమగ్ర దర్యాప్తు, బాధ్యులపై చర్యలకు డిమాండ్



హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి

1. నేపథ్యం – మొదటి జాబితా తర్వాత రెండో బాంబు

ఇంతకు ముందు బహుళ మండలం – 1 పరిధిలో 37 మంది ఒప్పంద అధ్యాపకుల క్రమబద్ధీకరణ అక్రమమని తేలి, నేరం రుజువైంది. అయినా ప్రభుత్వం, అధికారులు పాఠాలు నేర్చుకోలేదు. ఇప్పుడు అదే తరహాలో మరో 67 మంది జాబితా వెలుగులోకి వచ్చింది. ఇది రెండో జాబితా. మొత్తం కలిపి వందకు పైగా అనర్హులను ప్రభుత్వ కళాశాలల్లోకి క్రమబద్ధీకరణ పేరుతో చొప్పించినట్లు స్పష్టమవుతోంది.

2. ఈ 67 మంది అక్రమం ఏమిటి?

ఈ జాబితాలోని 67 మంది ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులు. వీరంతా తమ స్నాతకోత్తర విద్యను ఇతర రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల పరిధిలో లేని అధ్యయన కేంద్రాల ద్వారా, దూరవిద్య పద్ధతిలో పూర్తి చేసినట్లు పత్రాలు సమర్పించారు.

పరిశీలనలో తేలిన అంశాలు:

– తమిళనాడులోని సేలం, మధురై, తిరునల్వేలి, చిదంబరం ప్రాంతాల్లో ఉన్నట్లు చెబుతున్న వినాయక మిషన్, అన్నామలై, అలగప్ప, మధురై కామరాజ్ విశ్వవిద్యాలయాల అధ్యయన కేంద్రాలు

– కర్ణాటకలోని మైసూరు, ధార్వాడ్, షిమోగా ప్రాంతాల్లో ఉన్నట్లు చెబుతున్న కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక, కువెంపు విశ్వవిద్యాలయాల కేంద్రాలు

– ఛత్తీస్ గఢ్ లోని రాయ్ పూర్ లో ఉన్న కళింగ విశ్వవిద్యాలయం, రాజస్థాన్ లోని ఉదయ్ పూర్, చురు జిల్లాల్లో ఉన్న జనార్దన్ రాయ్ నగర్ విశ్వవిద్యాలయం, బీహార్ లోని గయాలో ఉన్న మగధ విశ్వవిద్యాలయం, మహారాష్ట్రలోని నాందేడ్, ముంబై కేంద్రాలుఈ కేంద్రాలన్నీ సంబంధిత విశ్వవిద్యాలయాల ప్రాదేశిక పరిధి నియమాలను ఉల్లంఘించి తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. విశ్వవిద్యాలయ నిధుల సంఘం నియమాల ప్రకారం ఒక విశ్వవిద్యాలయం తన రాష్ట్ర పరిధి దాటి, అందులోనూ అనుమతి లేని చోట అధ్యయన కేంద్రం నడపకూడదు. అలాంటి కేంద్రాల నుండి వచ్చిన పట్టాలు చెల్లవు.అయినా వీరి పట్టాలను అసలైనవిగా చూపించి క్రమబద్ధీకరణ చేశారు. వీరిలో గణితం, జీవశాస్త్రం, వృక్షశాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఆంగ్లం, వాణిజ్యం, జంతుశాస్త్రం వంటి కీలక సబ్జెక్టుల వారు ఉన్నారు. కొందరు బి.ఇ / బి.టెక్ చేసి భాషా సబ్జెక్టులకు అధ్యాపకులుగా మారారు.3. అధికారుల పాత్ర ఏమిటి? – పరిశీలన లేకుండా క్రమబద్ధీకరణ ఎలా చేశారు?

ఇది కేవలం వ్యక్తిగత తప్పు కాదు, వ్యవస్థాగత కుట్ర.

– ఇంటర్మీడియట్ విద్యా ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయం నుండి వచ్చిన నిజ ధ్రువీకరణ పత్రంలోనే ఈ అధ్యయన కేంద్రాలు అవి ఉన్న రాష్ట్రాల్లో లేవని, దూరవిద్య పద్ధతిలో ఇతర రాష్ట్రాల పేరుతో ఉన్నాయని స్పష్టంగా రాసి ఉంది. అంటే అధికారులకు నకిలీ అని తెలుసు.

– తెలిసి కూడా పత్రాలను పరిశీలించకుండా, నకిలీ పత్రాల ఆధారంగా అర్హతలు ఉన్నట్లు నివేదికలు తయారు చేశారు.

– ఒప్పంద అధ్యాపకుల క్రమబద్ధీకరణకు ముందు విద్యార్హతలను క్షేత్రస్థాయిలో, విశ్వవిద్యాలయాల నుండి ధ్రువీకరించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులది. ఆ పని చేయలేదు.

– మొదటి 37 మందిపై నేరం రుజువై, శిక్ష పడిన తర్వాత కూడా అదే పద్ధతిలో 67 మందిని ఎలా కొనసాగించారు? అంటే అధికారుల తనిఖీ వ్యవస్థ పూర్తిగా విఫలమైంది లేదా కావాలనే వదిలేశారు.4. ప్రభుత్వ పాత్ర – రాజకీయ నిర్ణయంతో ఉన్నత విద్యకు ముప్పుఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలనే రాజకీయ నిర్ణయం ఉన్నత విద్యా ప్రమాణాలను పక్కన పెట్టి తీసుకున్న నిర్ణయంగా కనిపిస్తోంది.– ఓట్ల కోసం పెద్ద సంఖ్యలో క్రమబద్ధీకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.– ఆ తొందరలో అర్హతలు, నకిలీ పత్రాల పరిశీలనను గాలికి వదిలేశారు.– ఫలితంగా రాష్ట్రంలోని ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, ఖమ్మం, కొమరం భీం ఆసిఫాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నల్గొండ, నారాయణపేట, నిజామాబాద్, పెద్దపల్లి, సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్ వంటి 25 కి పైగా జిల్లాల్లోని ప్రభుత్వ కళాశాలల్లో అనర్హులు శాశ్వత అధ్యాపకులుగా చలామణి అవుతున్నారు.

5. విద్యా వ్యవస్థకు జరిగిన నష్టం

ప్రభుత్వ కళాశాలల్లో చదివేది పేద, మధ్యతరగతి విద్యార్థులు. వారికి బోధించాల్సిన వారే నకిలీ పత్రాలతో వస్తే విద్యా ప్రమాణాలు ఎలా పెరుగుతాయి? సరైన విషయ పరిజ్ఞానం లేని వారు గణితం, సైన్సు, ఆంగ్లం వంటి సబ్జెక్టులు బోధిస్తే విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుంది? ఇది విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే చర్య.

6. ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు – డిమాండ్లు

– మొదటి 37 మందిపై నేరం రుజువైతే, అదే తప్పు చేసిన ఈ 67 మందిపై ఎందుకు చర్యలు లేవు?

– నకిలీ అధ్యయన కేంద్రాల పట్టాలను ధ్రువీకరించిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

– రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో ఇలాంటి క్రమబద్ధీకరణలపై సమగ్ర దర్యాప్తు ఎందుకు చేయడం లేదు?

– రాజకీయ నిర్ణయం పేరుతో అనర్హులను శాశ్వతం చేయడం వల్ల నష్టపోతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది?


– ఈ 67 మంది క్రమబద్ధీకరణను వెంటనే రద్దు చేసి, వారి స్థానంలో అర్హత కలిగిన వారిని నియమించాలి.

– ఈ కుట్రలో పాల్గొన్న అధికారులపై శాఖాపరమైన, నేరపరమైన చర్యలు తీసుకోవాలి.

ముగింపు: ఇది కేవలం ఉద్యోగాల కుంభకోణం కాదు, తెలంగాణ ఉన్నత విద్యా వ్యవస్థ భవిష్యత్తుకు సంబంధించిన కుంభకోణం. అధికారులు, ప్రభుత్వం కలిసి చేసిన ఈ అక్రమ క్రమబద్ధీకరణను వెంటనే రద్దు చేసి, విద్యా వ్యవస్థను

లప్రభుత్వ కళాశాల పేరుతో.. ప్రైవేట్ చదువులు!
'స్లీపింగ్ అడ్మిషన్ల'పై ఆరోపణలు

ప్రభుత్వ కళాశాలలో పేరు.. ప్రైవేట్ కళాశాలలో చదువు!



వరంగల్ జోర్దార్ నిఘా విభాగం

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థికి అడ్మిషన్ ఇప్పించి.. వాస్తవంగా మాత్రం మంచి పేరున్న ప్రైవేట్ కళాశాలలో చదివిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. రికార్డుల్లో మాత్రం విద్యార్థి ప్రభుత్వ కళాశాల విద్యార్థిగానే కొనసాగుతుండగా.. తరగతులు మాత్రం ప్రైవేట్ కళాశాలలో నిర్వహిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.ఇదే వ్యవహారంలో మరింత ఆసక్తికరమైన ఆరోపణలు కూడా తెరపైకి వస్తున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న కొందరు లెక్చరర్లు తమ పిల్లలకు ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు ఇప్పించినట్లు రికార్డుల్లో చూపించి.. అనంతరం మంచి పేరున్న ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో చదివిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదే విధానాన్ని ఇతర విద్యార్థుల విషయంలోనూ అనుసరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

రికార్డుల్లో విద్యార్థులు.. తరగతుల్లో కనిపించరా?

ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థి నిజంగా అక్కడే చదువుతున్నాడా? రోజువారీ హాజరు ఎలా ఉంది? ప్రాక్టికల్స్, అంతర్గత పరీక్షలు, బోర్డు పరీక్షలకు సంబంధించిన రికార్డుల్లో పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై సమగ్రంగా పరిశీలన జరగాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘాలుఅంటున్నాయి.'స్లీపింగ్ అడ్మిషన్లు' పేరుతో కేవలం అడ్మిషన్ల సంఖ్యను పెంచడం ద్వారా ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు చూపిస్తే.. అసలు తరగతులకు హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత అన్నది ప్రశ్నార్థకంగా మారుతుంది. దీనిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అడ్మిషన్ రిజిస్టర్లు, హాజరు పట్టికలు, పరీక్షల వివరాలు, విద్యార్థుల వాస్తవ విద్యాభ్యాసాన్ని సరిపోల్చాలని డిమాండ్లు వస్తున్నాయి.

60 శాతం అన్న ఆరోపణలపై విచారణ ఏది?

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 60 శాతం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏదో ఒక రూపంలో ఇలాంటి పరిస్థితి ఉందని కొందరు విద్యార్థి, ప్రజా సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ సంఖ్యకు అధికారిక ధ్రువీకరణ ఉందా? లేక ఇది కేవలం ఆరోపణలేనా? అన్నది ఇంటర్మీడియట్ విద్యాశాఖ స్పష్టం చేయాల్సి ఉంది.తెలంగాణలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు తగ్గుతున్న అంశంపై గతంలోనూ నివేదికలు వెలువడ్డాయి. 2024--25 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 423 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1.75 లక్షల సీట్లకు గాను సుమారు 80 వేల మంది మాత్రమే చేరినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లోపం తదితర కారణాలు కూడా ప్రస్తావించబడ్డాయి.

ప్రభుత్వ విద్యకు నష్టం.. ప్రైవేట్ విద్యకు లాభమా?

పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు అందుబాటులో ఉండే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ తీసుకున్నట్లు చూపించి.. వారు ప్రైవేట్ కళాశాలల్లో చదివితే ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఉద్దేశమే దెబ్బతింటుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో అనధికారిక అడ్మిషన్లు, ముందస్తు అడ్మిషన్లపై తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు గతంలో హెచ్చరికలు జారీ చేసిన విషయం కూడా గమనార్హం.

అధికారులు దృష్టి సారించాలిప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నమోదైన ప్రతి విద్యార్థి వాస్తవంగా అక్కడే చదువుతున్నాడా? లేక రికార్డుల్లో మాత్రమే కొనసాగుతున్నాడా? అనే అంశంపై జిల్లా స్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని విద్యార్థి, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది పిల్లల అడ్మిషన్ వివరాలను కూడా నిబంధనలకు లోబడి పరిశీలిస్తే అసలు పరిస్థితి బయటపడుతుందని అంటున్నారు.ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని.. ఆరోపణలు నిరాధారమైతే పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లను కేవలం సంఖ్యలుగా కాకుండా.. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశంగా అధికారులు పరిగణించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

డీఈవో ల మార్పు ఎందుకు?

కరీంనగర్ అంటే అధికారులకు భయమా?

(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)

అనాటి తెలంగాణ ఉద్యమం నుండి ఉద్యమాల పురిటిగడ్డగా పేరుగాంచిన కరీంనగర్ విద్యాశాఖలో ఎప్పుడూ ముసలం నిరంతరంగా ఊగిసలాడుతూనే ఉంటుంది. ఇక్కడ సీనియర్లు ఉండిపోవడం, తల పండిన ఉపాధ్యాయ సంఘాల నేతలు ఉండడం కారణమా? అవినీతి అధికారులు, అర్హత లేని అధికారులు విద్యాధికారులుగా రావడమా? అన్నది అంతుచిక్కడం లేదు. ఒకవైపు ఉపాధ్యాయ శిక్షణ డబ్బులు, సర్పంచ్ శిక్షణ, మరోవైపు పదవ తరగతి మూల్యాంకనం, ఎయిడెడ్ ఉపాధ్యాయుల ఫిక్షేషన్ వంటి అనేక అంశాల్లో అడ్డగోలు అవినీతి జరిగినట్టుగా ఆరోపణల నేపథ్యంలో విచారణలు లేకుండా వారానికి ఒక డీఈవో చొప్పున మారుతుండటం విచిత్రంగా తోస్తున్నది. వర్క్ అడ్జస్ట్మెంట్ లో, డిప్యూటేషన్ లలో, చివరకు ఇంచార్జెస్ విషయంలో, ఆర్జీల విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహారం జరుగుతున్నది. ప్రగతిలో వెనకబడి ఉన్న ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ ఇ పి వంటి అంశాల్లో ఏలాంటి సృజనాత్మక వినూత్న కార్యాచరణ లేదు. పక్క పెద్దపల్లి జిల్లాలో అనేక కొత్త కొత్త అంశాలు నిర్వహిస్తూ ప్రగతిలో ముందడుగు వేస్తుండగా, నోడల్ జిల్లాగా ఉన్న కరీంనగర్ కేవలం ఉపాధ్యాయ సంఘాల రాజకీయాలకు, ఒకరిపై ఒకరు ఫిర్యాదులు, బెదిరింపులు చేసుకోవడం మాత్రమే జరుగుతున్నది. ఏండ్లు గడిచినా నేరస్థులపై చర్యలు లేకుండా సాగుతున్నది. ఉపాధ్యాయుల సొమ్ము దుర్వినియోగం కేసు మూడేండ్లు గడుస్తున్నా ఆ అధికారికే ఇంకొన్ని స్కూళ్ల పెత్తనం అప్పగించడం విడ్డూరం. ఇక పీఎం శ్రీ బడులు, కేజీబీవీల్లో నిధుల దుర్వినియోగం వంటి అంశాలు అలాగే ఉండిపోవడం మరొకవైపు విద్యాధికారులు మారుతూ ఉండడం పరస్పర సంబంధం ఉందా అన్న అనుమానం కలుగుతున్నది.

జనార్దన రావు బెదిరింపులు, మెమోలు, సస్పెన్షన్ ల నుండి ఊపిరి పీల్చుకున్న ఉపాధ్యాయ వర్గం కాస్త రిలాక్స్ అయినట్టుగా కనిపిస్తున్నది. కొందరు ఉపాధ్యాయులు, అధికారులు, ముఖ్యంగా కాంప్లెక్సు అధికారులు ఇష్టారాజ్యంగా ఎఫ్ ఆర్ ఎస్ వేసుకొని బయట తిరుగుతుండడం, లేదా ఆఫీస్ వర్క్ అంటూ మూవ్మెంట్ లో రాస్తూ సొంత పనులు చేసుకోవడం, పైరవీల కోసం తిరుగుతూ ఉండడం కనిపించింది. మానకొండూరు మండలంలోని ఒక గెజిటెడ్ హెడ్ మాస్టర్ రోజులో కేవలం ఒక్కపూట మాత్రమే బడులు పర్యవేక్షణ చేస్తూ మరొకపూట ఇష్టారాజ్యంగా జిల్లా కేంద్రంలో తిరుగుతున్న ఆధారాలు బయటకు వచ్చాయి. మండల విద్యాధికారులు సైతం సొంత పనులు, యూనియన్ పనులు వెలగబెట్టుకోవడం, మండలంలో అడిగితే జిల్లాలో ఉన్నామని, బడిలో అడిగితే మండలంలో ఉన్నాం అని చెప్తున్నట్టు వార్తలు ఉన్నాయి. ప్రతిరోజూ ఉపాధ్యాయుల హాజరు మానిటర్ చేస్తున్న రీతిలో కాంప్లెక్సు అధికారులు మరియు మండల విద్యాధికారుల హాజరు లొకేషన్ విచారణ చేయాలని సంఘాల బాధ్యులు అడుగుతుండడం వెనక యోగ్యమైన డీఈవో లేకపోవడమే అని కొట్టొచ్చినట్టు కనపడుతుంది.

కేవలం ఐదు నెలలు మాత్రమే మిగిలిన సమయంలో విద్యార్థుల ప్రగతి మీద ఇప్పటికైనా దృష్టి సారించాలని విద్యాభిమానులు, విద్యార్థి సంఘాలు కోరుతున్నారు. తనిఖీ చేస్తున్న వారిని కూడా యాదృశ్చికంగా పర్యవేక్షణ చేయాలని, ఆ మానిటరింగ్ టీమ్స్ సైతం తమకు అనుకూలమైన వారిని ఒక మాదిరిగా, తమకు నచ్చని పాఠశాలలను మరొక మాదిరిగా చూస్తున్నారని ఆక్షేపణలు ఉన్నాయి.అన్నిటిని చూడాల్సిన డీఈవో పోస్టు లేకపోవడం, కొన్ని రోజులు పనిచేసిన చైతన్య జైనీ ఫైళ్లు పెండింగ్ లో పెట్టడం, దుర్భాషలాడడం, అగ్రెసివ్ గా ఉండడం, తరచూ అనారోగ్యం బారిన పడడం, కార్యాలయం సిబ్బందితో, స్పెషల్ ఆఫీసర్లతో సమన్వయం లోపించిన కారణంగా సుమారు ఏడాదిన్నర నుండి జిల్లా విద్యాశాఖ గాడి తప్పినట్టుగా భావిస్తున్నారు. ఇప్పటికైనా అన్ని జిల్లాల్లో రెగ్యులర్ డీఈవో పోస్టులను విద్యాశాఖ అధికారులతో భర్తీ చేయాలని, విద్య కోసం పాటుపడుతున్నట్లు చెప్పుకుంటున్న ప్రభుత్వం టీచర్ పోస్టులు, లెక్చరర్లు, డైట్ కేంద్రాల్లో పోస్టుల భర్తీ చేయాలని, ఇంటర్ విద్యలో ఉన్న అవినీతి బదిలీలు, పదోన్నతులు, ఇంక్రిమెంట్లు వంటి పలు అంశాలపై చర్యలు తీసుకోవాలని, వెంటనే ఒక విద్యాశాఖ మంత్రి అవసరం ఉందన్న సోయికి రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు.

అన్నిటికి మూలబిందువుగా ఉండే కరీంనగర్ జిల్లా విద్యా శాఖను అనాథలా పడేయడం సరైనది కాదని, ఈ జిల్లా నుండి ఎక్కువగా ప్రభుత్వం పార్టీ శాసనసభ్యులు లేకపోవడమే ఈ నిర్లక్ష్యానికి కారణంగా కనపడుతుంది. డీఈఓ లేకపోవడంతో కొందరు సంఘాల నేతలు, ఉద్యోగ విరమణ పొందిన సీనియర్లు చక్రం తిప్పుతూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు కనపడుతుంది. వెంటనే ఒక సరైన అధికారిని డీఈవో గా నియామకం చేయడంతో పాటు ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ ఇ పి తో పాటుగా పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో నిర్మాణాత్మక చర్యలు తీసుకోవాలని అందరూ కోరుకుంటున్నారు

తాగునీటి కోసం రూ.120 కోట్లు




హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడబోయే తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు మంత్రి సీతక్క తెలిపారు. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు, ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం రూ.కోటి చొప్పున కేటాయించినట్లు వెల్లడించారు.

ఈ నిధులతో ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ, ప్రజారోగ్యశాఖ అధికారులతో శనివారం ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎక్కువ ఉండే ప్రాంతాల్లో స్థానిక వనరులకు ప్రత్యామ్నాయంగా బోరు బావులను అద్దెకు తీసుకోవడం, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు

ల్యాబ్‌లో విందులు.. ఓబీలో దందాలు? సింగరేణిలో వరుస ఆరోపణలు

రామగుండం జోర్దార్ ప్రతినిధి

సింగరేణి సంస్థలోని కొన్ని విభాగాల పనితీరుపై వరుసగా వెలువడుతున్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఒకవైపు బొగ్గుగని పరిధిలోని ఓ ల్యాబ్‌లో విధి నిర్వహణకు విరుద్ధంగా విందులు, వినోదాలు సాగుతున్నాయంటూ ఫిర్యాదులు వస్తుండగా.. మరోవైపు రామగుండం రీజియన్‌లో ఓబీ పనుల కొలతలు, బిల్లుల విషయంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. రెండు వ్యవహారాలపైనా సమగ్రంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపితేనే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఉద్యోగ వర్గాలు అంటున్నాయి.



ల్యాబ్‌లోనే విందులు.. వేడుకలా విధులు?

సింగరేణి పరిధిలోని ఓ ల్యాబ్‌లో కొందరు ఉద్యోగులు విధి సమయాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ సహచర ఉద్యోగులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ల్యాబ్‌లోనే విందులు, వినోదాలు నిర్వహించడం, మద్యం సేవించినట్లు ఆరోపణలు రావడం, అనుమతుల పేరుతో ఎక్కువ సేపు విధులకు దూరంగా ఉండటం, మస్టర్ నమోదులో అవకతవకలు వంటి అంశాలను ఫిర్యాదుల్లో పేర్కొన్నట్లు సమాచారం. మహిళా సిబ్బందితో వ్యక్తిగత పనులు చేయించారనే ఆరోపణలతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా ఇతర పనులు అప్పగించారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఫేక్ బిల్లుల ద్వారా ఖర్చులు చూపించడం, ల్యాబ్‌కు సంబంధించిన సామగ్రి వినియోగం, విక్రయాలపై అనుమానాలు, ప్రైవేట్ చిట్టీల నిర్వహణ వంటి అంశాలపైనా కొందరు ఉద్యోగులు ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

ఫిర్యాదుదారులపైనే నోటీసులా?

ఈ ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలను తేల్చాల్సిన ఉన్నతాధికారులు.. ఫిర్యాదు చేసిన ఉద్యోగులపైనే చర్యలకు దిగుతున్నారనే ఆరోపణలు ఇప్పుడు మరింత అనుమానాలకు తావిస్తున్నాయి. సంస్థకు నష్టం జరుగుతోందంటూ ఆధారాలతో ఫిర్యాదు చేసిన వారిని విచారించాల్సింది పోయి, వారిపైనే నోటీసులు జారీ చేయడం ఏమిటని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులే విచారణ ప్రక్రియలో భాగస్వాములుగా ఉంటే విచారణ నిష్పక్షపాతంగా ఎలా సాగుతుందనే ప్రశ్నలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ అంశంపై సంస్థ ఉన్నతస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి స్వతంత్ర విచారణ చేపట్టాలని ఉద్యోగులు కోరుతున్నారు.

ఓబీ కొలతల్లో మతలబేంటి?

ఇదే సమయంలో రామగుండం రీజియన్‌లోని ఓ ఓసీ ప్రాంతంలో ఓవర్ బర్డెన్ పనుల కొలతలు, బిల్లులపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓబీ పనుల్లో సర్వేయర్ నమోదు చేసే కొలతలే కాంట్రాక్టు సంస్థలకు బిల్లుల చెల్లింపులకు ప్రధాన ఆధారం. అయితే వాస్తవంగా జరిగిన పనికంటే ఎక్కువ పరిమాణాలు నమోదు చేసి అదనపు ప్రయోజనం కల్పించారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. పూర్తికాని పనులను పూర్తయినట్లుగా చూపించడం, మట్టి తవ్వకం, రవాణా, డంపింగ్ పరిమాణాల్లో తేడాలు ఉన్నప్పటికీ బిల్లులు చెల్లించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత ఉందో తేల్చాలంటే గత కొన్నేళ్ల సర్వే రికార్డులు, కొలత పుస్తకాలు, బిల్లులు, పనుల పురోగతి నివేదికలను క్షేత్రస్థాయి పరిస్థితులతో పోల్చి చూడాల్సిన అవసరం ఉంది.

ఒకే ప్రాంతంలో ఆరేళ్లు.. బదిలీలపై ప్రశ్నలు

ఓబీ పనుల కొలతలు, బిల్లుల నిర్ధారణలో కీలక పాత్ర పోషించే అధికారి సుమారు ఆరేళ్లుగా ఒకే ప్రాంతంలో కొనసాగుతున్నారనే అంశంపైనా ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులతో సన్నిహిత సంబంధాలు, వ్యక్తిగత ప్రయోజనాలు కల్పించారనే ఆరోపణలు కూడా ప్రచారంలో ఉన్నాయి. విందులు, ఖరీదైన కానుకలు, వ్యక్తిగత అవసరాలకు సహకారం వంటి ఆరోపణలు కూడా వినిపిస్తున్నప్పటికీ.. వాటి వాస్తవాలను అధికారిక రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, సంబంధిత పత్రాలను పరిశీలించిన తర్వాతే నిర్ధారించాల్సి ఉంటుంది. ఆరోపణలు నిజమైతే సంస్థ ప్రయోజనాలకు భంగం కలిగించిన వారిపై చర్యలు తప్పవని ఉద్యోగులు అంటున్నారు.

ఆరేళ్ల రికార్డులకు ఆడిట్ చేయాలి

ల్యాబ్ వ్యవహారం, ఓబీ కొలతలపై వస్తున్న ఆరోపణలకు తెరపడాలంటే స్వతంత్ర విచారణతో పాటు సాంకేతిక, ఆర్థిక ఆడిట్ నిర్వహించాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఓబీ పనులకు సంబంధించి గత ఆరేళ్ల కొలతలు, బిల్లులు, కాంట్రాక్టు రికార్డులు, పనుల పురోగతి వివరాలను పరిశీలించాలి. అవసరమైతే డ్రోన్ సర్వేలు, డిజిటల్ భూభాగ నమూనాలు, వాహనాల ట్రిప్ రికార్డులు, డంపింగ్ వివరాలను కూడా సరిపోల్చాలి. అదేవిధంగా ల్యాబ్‌లోని హాజరు రికార్డులు, మస్టర్లు, అనుమతులు, బిల్లులు, సీసీ కెమెరా దృశ్యాలు, ఫిర్యాదులతో సమర్పించిన ఆధారాలను పరిశీలిస్తే వాస్తవాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.

సింగరేణి యాజమాన్యం స్పందించాల్సిందే

సింగరేణి వంటి ప్రతిష్టాత్మక సంస్థలో విధి నిర్వహణ, ప్రభుత్వ నిధులు, సంస్థ ఆస్తుల విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా వ్యవస్థ పనిచేయాల్సిన అవసరం ఉంది. ల్యాబ్‌లో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయా? ఓబీ కొలతల్లో వాస్తవానికి మించి నమోదు జరిగిందా? కాంట్రాక్టర్లకు అనుచిత ప్రయోజనాలు కల్పించారా? ఫిర్యాదు చేసిన ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలు జరిగాయా? అనే ప్రశ్నలకు నిష్పక్షపాత విచారణ ద్వారానే సమాధానం లభించాలి. ఆరోపణల్లో వాస్తవం ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సంస్థకు జరిగిన నష్టాన్ని రాబట్టాలి. ఆరోపణలు నిరాధారమైతే అదే విచారణ ద్వారా అనుమానాలకు తెరదించాలి. సింగరేణి ఉన్నత యాజమాన్యం ఈ వ్యవహారాలపై పారదర్శక విచారణకు ఆదేశించి సంస్థ ప్రతిష్టను కాపాడాలని ఉద్యోగ వర్గాలు కోరుతున్నాయి.

పోలియో అసలు ఎలా వస్తుంది

రెండు రకాల టీకాలను ఎందుకు వేయించాలి..?



పోలియో అత్యంత వేగంగా వ్యాపించే వైరస్ సంబంధిత వ్యాధి.

ఇది సోకితే శాశ్వత పక్షవాతం ఏర్పడడం తోపాటు, తీవ్రమైన సందర్భాల్లో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలన దిశగా గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, పూర్తిస్థాయిలో వ్యాధిని అంతం చేయలేకపోయారు. భారత్‌కు 2014 లో పోలియో రహిత దేశంగా గుర్తింపు లభించింది. ఈ విజయాన్ని కొనసాగించాలంటే పిల్లలందరికీ టీకాలు వేయించడం, ప్రజల్లో అవగాహన పెంచడం చాలా ముఖ్యం. ప్రపంచంలోని ఏదో ఒక ప్రాంతంలో పోలియో వైరస్ వ్యాప్తిలో ఉన్నంతకాలం, ఇప్పటికే వ్యాధిని నిర్మూలించిన దేశాల్లోకి కూడా అది తిరిగి ప్రవేశించే ప్రమాదం ఉంటుంది.

అందుకే నోటిద్వారా పోలియో చుక్కలు వేయించిన పిల్లలకు మళ్లీ ఇంజెక్షన్ ఎందుకు వేయాలి? పల్స్ పోలియో కార్యక్రమాల్లో అదనపు చుక్కలు ఎందుకు ఇస్తారు? అనే సందేహాలు తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతుంటాయి.

నోటి ద్వారా ఇచ్చే ఓపీవీ టీకా..

నోటిద్వారా ఇచ్చే ఓపీవీ టీకాలో బలహీనపరిచిన పోలియో వైరస్ ఉంటుంది. ఇది పేగుల్లో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పోలియో వైరస్ ప్రధానంగా పేగుల్లోనే వృద్ధి చెందుతుంది కాబట్టి, అక్కడ వైరస్ పెరుగుదలను తగ్గించడంతోపాటు మల విసర్జన ద్వారా ఇతరులకు వ్యాపించే అవకాశాన్ని కూడా తగ్గిస్తుంది. పారిశుద్ధ్య సదుపాయాలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ రక్షణ మరింత కీలకం.

ఇంజెక్షన్ అవసరం లేకుండా నోటిద్వారా సుల భంగా ఇవ్వగలగడం, తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండడం వల్ల పెద్ద సంఖ్యలో పిల్లలకు టీకాలు వేయించే పల్స్ పోలియో కార్యక్రమాలకు ఇది అనుకూలంగా ఉంటుంది. అయితే ఇందులో బలహీనపరిచిన సజీవ వైరస్ ఉండడం వల్ల చాలా అరుదుగా టీకా సంబంధిత పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంటుంది. టీకాలు వేయించుకున్న కొందరిలో ఈ వైరస్ కొంతకాలం మల లో, గొంతులో ఉండి బయటకు విడుదల అవుతుంది.

టీకాలు వేయించుకోని వారికీ వ్యాపించే అవకాశం ఉంటుంది. తగినంత మంది టీకాలు వేయించుకోని ప్రాంతాల్లో ఈ వైరస్‌లో మార్పులు జరిగి, టీకా నుంచి ఉద్భవించిన వైరస్‌గా వ్యాప్తి చెందే అరుదైన ప్రమాదం కూడా ఉంటుంది.

ఇంజెక్షన్ ద్వారా ఇచ్చే ఐపీవీ టీకా..

ఇంజెక్షన్ ద్వారా ఇచ్చే ఐపీవీ టీకాలో క్రియారహితం చేసిన పోలియో వైరస్ ఉంటుంది. ఇది శరీరంలో వృద్ధి చెందదు, వ్యాధిని కలిగించదు. రక్తంలో ప్రతిరక్షకాలను ఉత్పత్తి చేసి, వైరస్ నాడీ వ్యవస్థపై దాడి చేయకుండా, పక్షవాతం రాకుండా బలమైన రక్షణ కల్పిస్తుంది. పోలియో వైరస్‌లోని మూడు రకాల నుంచి రక్షణ అందిస్తుంది. ఇందులో సజీవ వైరస్ ఉండదు కాబట్టి టీకా కారణంగా పక్షవాతం వచ్చే ప్రమాదం లేదు. అయితే గతంలో సజీవ పోలియో వైరస్‌ను ఎదుర్కోని పిల్లల్లో పేగుల్లో రోగనిరోధక శక్తిని పెంచే సామర్థ్యం ఓపీవీతో పోలిస్తే ఐపీవీకి తక్కువగా ఉంటుంది. అందువల్ల ఐపీవీ తీసుకున్న పిల్లలకు పేగుల్లో వైరస్ సోకే అవకాశం పూర్తిగా తొలగిపోదు. ఈ రెండు టీకాలు వేర్వేరు విధాలుగా రక్షణ కల్పిస్తాయి.

ఓపీవీ వైరస్ వ్యాప్తిని తగ్గించడంలో, ఐపీవీ వ్యక్తిగతంగా పక్షవాతం నుంచి రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే రెండింటినీ కలిపి ఉపయోగించడం అవసరం.

ఏ వయస్సులో వేయించాలి..

భారత్‌లో జనసాంద్రత, ప్రజల రాకపోకలు, పారిశుద్ధ్య పరిస్థితుల్లో తేడాలు వంటి అంశాల వల్ల పోలియో వ్యాప్తి ముప్పు పూర్తిగా తొలగిపోలేదు. సాధారణ టీకాల కార్యక్రమం ద్వారా పిల్లలకు వ్యక్తిగత రక్షణ కల్పిస్తే, పల్స్ పోలియో కార్యక్రమాలు అర్హులైన పిల్లలందరికీ అదనపు చుక్కలు అందించి సమాజంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

ఇప్పటికే అన్ని టీకాలు వేయించుకున్న పిల్లలకు కూడా ప్రచార సమయంలో అదనపు చుక్కలు ఇవ్వడం వల్ల గతంలో వేసిన టీకాలు విఫలమయ్యాయని అర్థం కాదు. పేగుల్లో రోగనిరోధక శక్తిని మరింత బలోపేతం చేసి, వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడమే దీని ఉద్దేశం. భారత జాతీయ టీకాల కార్యక్రమం ప్రకారం పుట్టినప్పుడు, ఆరు, పది, పద్నాలుగు వారాల వయసులో ఓపీవీ చుక్కలు ఇస్తారు. 16 నుంచి 24 నెలల మధ్య బూస్టర్ డోసు వేస్తారు. ఐపీవీని ఆరు, పద్నాలుగు వారాల సమయంలో నిర్ణీత మోతాదుల్లో ఇస్తారు. తల్లిదండ్రులు పిల్లల టీకాల వివరాలను భద్రపరచుకోవడంతోపాటు, పల్స్ పోలియో కార్యక్రమాల్లో తప్పనిసరిగా పాల్గొనాలి.

తాజా టీకాల షెడ్యూల్ కోసం పిల్లల వైద్యులను సంప్రదించాలి.

భారతదేశం పోలియో రహిత స్థితిని కొనసాగించాలంటే తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది, ప్రభుత్వ ఆరోగ్య విభాగాలు సమన్వయంతో పనిచేయడం అవసరం

నమోదిత ఔషధ నిపుణులు లేకుండానే రాష్ట్రమంతా దుకాణాల దందా - నాలుగు సార్లు అడిగినా నివేదిక ఇవ్వని ఔషధ విభాగం

- మంత్రి ఆదేశించినా కదలని ఫైలు
- ఔషధ నిపుణుల నియామకాలపై మూలుగుతున్న సంపూర్ణ నివేదికలి
- చట్టాలు కాగితాలకే పరిమితం
- క్షేత్రంలో అమలు శూన్యం
- తెలంగాణ సురక్షిత విభాగం మౌనం ఎందుకు?

(హైదరాబాద్/ నిజామాబాద్/ కరీంనగర్/ జోర్దార్ ప్రతినిధులు)

1. నేపథ్యం

ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన ఔషధ విక్రయ వ్యవస్థలోనే పెద్ద లోపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఆసుపత్రుల ఔషధశాలలు, చిల్లర ఔషధ దుకాణాల్లో అర్హత కలిగిన నమోదిత ఔషధ నిపుణులు నిజంగా పనిచేస్తున్నారా? లేక వారి ధ్రువీకరణ పత్రాలను అద్దెకు తెచ్చుకుని దుకాణాలు నడుపుతున్నారా? అనే ప్రశ్నలు రాష్ట్రమంతటా చర్చకు దారితీశాయి. నకిలీ మందుల నిల్వలు, చీటీ లేకుండా అమ్మకాలు, విచ్చలవిడిగా సూక్ష్మజీవి నాశక మందుల వాడకంపై తెలంగాణ సురక్షిత విభాగం ఆధ్వర్యంలో ఔషధ విభాగం దాడులు చేయడం మెచ్చుకోదగినదే అయినా, ప్రతి దుకాణంలో నమోదిత ఔషధ నిపుణుడు ఉన్నాడా లేదా అనే అంశంపై అదే స్థాయి కఠిన తనిఖీలు ఎందుకు లేవని డిమాండ్ వస్తోంది. 2. ఎనభై శాతం దుకాణాల్లో నిపుణులే లేరా?

ఔషధ వర్గాల అంచనా ప్రకారం రాష్ట్రంలో దాదాపు ఎనభై శాతం దుకాణాల్లో నమోదిత నిపుణుల ప్రత్యక్ష సేవలు లేవనే ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ లో జరిగిన కొన్ని తనిఖీ నివేదికలు కూడా ఈ తీవ్రతను చెబుతున్నాయి. కానీ దీనికి సంబంధించి జిల్లాల వారీ అధికారిక గణాంకాలను ప్రభుత్వం ఇప్పటివరకు బయటపెట్టలేదు. అందుకే రాష్ట్రమంతటా సమగ్ర పరిశీలన జరిపి నిజాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది.

3. మంత్రి అడిగినా కదలని ఫైలు

ప్రపంచ ఔషధ నిపుణుల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ప్రశ్నలు లేవనెత్తారు. రాష్ట్రంలో వేల సంఖ్యలో ఆసుపత్రులు, ఔషధశాలలు, చిల్లర దుకాణాలు ఉంటే వాటిలో అర్హత కలిగిన నిపుణులు ఎందుకు లేరని ఆరా తీశారు. వెంటనే ఔషధ విభాగ సంచాలకులు జి. రాందాన్ తో మాట్లాడి పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కానీ మంత్రి ఆదేశించినా ఫైలు కదలడం లేదు. నివేదికను సంచాలకులు సమర్పించారా? సమర్పిస్తే అందులో ఏముంది? ఎన్ని ఆసుపత్రి ఔషధశాలలు ఉన్నాయి? ఎన్ని చిల్లర దుకాణాలు ఉన్నాయి? వాటిలో ఎంతమంది నిపుణులు నిజంగా



పనిచేస్తున్నారు? ఎన్నిచోట్ల నిపుణుడు లేకుండానే చీటీ మందులు అమ్ముతున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానం లేదు.

4. తనిఖీ అధికారులు ఏం చేస్తున్నారు?

ప్రతి జిల్లాలో ఔషధ తనిఖీ అధికారులు, సహాయ సంచాలకులు ఉన్నారు. దుకాణాలను తనిఖీ చేయడం వారి బాధ్యత. కానీ వారు తనిఖీలకు వెళ్ళినప్పుడు కేవలం అనుమతి పత్రాలు, మందుల నిల్వలు, కొనుగోలు చీటీలు మాత్రమే చూస్తున్నారా? ఔషధ నిపుణుడు నిజంగా అక్కడ ఉన్నాడా? అతని నమోదు వివరాలు నిజమేనా? మందులను ఎవరు ఇస్తున్నారు? అనే విషయాలను క్షేత్రంలో నిర్ధారిస్తున్నారా? అనే అనుమానాలు వస్తున్నాయి.

5. ధ్రువీకరణ పత్రాల అద్దె దందా

ఒకే నిపుణుడి పేరును అనేక దుకాణాల్లో చూపించడం, ధ్రువీకరణ పత్రాలను నెలవారీ అద్దెకు ఇవ్వడం, నిపుణుడు రాకుండానే వ్యాపారాలు నడపడం వంటి ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు జరగాలి. సంఖ్యా పద్ధతిలో నమోదు వివరాలు, హాజరు, క్షేత్ర తనిఖీల ద్వారా ఈ దందాను బయటపెట్టాలి.

6. హెచ్చరిక ప్రకటనలతో సరిపెడుతున్నారా?

నిపుణులు లేకుండా నడుస్తున్నట్లు తేలిన కొన్ని దుకాణాలకు హెచ్చరిక ప్రకటనలు, తాత్కాలిక నిలుపుదల చర్యలు తీసుకుంటున్నప్పటికీ, మళ్ళీ అదే తప్పు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల తెలంగాణ సురక్షిత ఔషధ విభాగం తనిఖీల్లో నూట ఇరవై ఐదు దుకాణాలకు హెచ్చరిక ప్రకటనలు ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. కానీ ప్రకటనలు ఇచ్చాక ఏం చేశారు? మళ్ళీ తనిఖీ చేశారా? తదుపరి చర్యలు తీసుకున్నారా? ఈ వివరాలను అధికారులు బయటపెట్టడం లేదు.

7. చట్టాలు కాగితాలకే పరిమితమా?

ఔషధ వృత్తి చట్టం 1948 - 42వ నిబంధన ప్రకారం నమోదిత నిపుణుడు కాని వ్యక్తి చీటీపై మందులు తయారు చేయడం, కలపడం, ఇవ్వడం చేయకూడదు. జన విశ్వాస సవరణ చట్టం 2023 ద్వారా ఈ నిబంధన ఉల్లంఘనకు మూడు నెలల వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంది. ఔషధ మరియు సౌందర్య సాధనాల చట్టం 1940 - 65వ నియమం ప్రకారం చీటీ మందుల సరఫరా నమోదిత నిపుణుడి ద్వారా లేదా అతని ప్రత్యక్ష పర్యవేక్షణలోనే జరగాలి. కానీ క్షేత్రంలో అమలు శూన్యంగా ఉంది.

8. ఇరవై నాలుగు గంటల ఆసుపత్రులకు విడతల వారీగా నిపుణులు కావాలి

ఇరవై నాలుగు గంటలు వైద్య సేవలు ఇచ్చే ఆసుపత్రుల్లో ఔషధ సేవలు కూడా నిరంతరం అందుబాటులో ఉండాలి. పడకల సంఖ్య, రోగుల రద్దీకి అనుగుణంగా సరిపడా నమోదిత నిపుణులను నియమించాలి. ప్రతి ఎనిమిది గంటల విడతకు అర్హత కలిగిన నిపుణుడు ఉండేలా చూడాలి. ఒకే నిపుణుడి పేరు చూపించి ఇరవై నాలుగు గంటల సేవలు ఉన్నట్లు కాగితాల్లో రాయడం కాకుండా, నిజంగా పనిచేసే వారి వివరాలను అధికారులు తనిఖీ చేయాలి.

9. ప్రవీణ్ బొమ్మెర డిమాండ్

ఈ సందర్భంగా ఔషధ నిపుణుల సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ బొమ్మెర మాట్లాడుతూ.. "నమోదిత ఔషధ నిపుణుల ధ్రువీకరణ పత్రాలు కేవలం దుకాణాల అనుమతి పత్రాల కోసం ఉపయోగించే కాగితాలు కావు. అవి ప్రజలకు సురక్షిత ఔషధ సేవలు ఇవ్వడానికి సంబంధించిన వృత్తిపరమైన అర్హతకు గుర్తింపు. నిపుణులు పనిచేయకుండా వారి పత్రాలను వాడుతున్నారనే ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరగాలి. మంత్రి కోరిన పూర్తి నివేదికను ప్రజల ముందుకు తేవాలి. నామమాత్రపు చర్యలు కాకుండా నిరంతర నిఘా ఉండాలి" అని డిమాండ్ చేశారు.

10. ముగింపు: తెలంగాణ సురక్షిత విభాగం ముఖ్య అధికారి అవినాష్ మొహంతి ఏం చేస్తారు?

తెలంగాణ సురక్షిత విభాగం ముఖ్య అధికారి అవినాష్ మొహంతి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు జరిపి, ధ్రువీకరణ పత్రాల అద్దె దందాపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలి. మంత్రి కోరిన నివేదికను బయటపెట్టాలి. జిల్లాల వారీగా అధికారిక గణాంకాలు వెల్లడించాలి. నిలుపుదలకు గురైన దుకాణాలపై మళ్ళీ తనిఖీలు జరపాలి. ఔషధ నిపుణుల సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలి. ధ్రువీకరణ పత్రం కేవలం అనుమతి పత్రం కోసం కాదు, ప్రజల ప్రాణాల భద్రత కోసం!

మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ



ఖమ్మం భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం మాజీ మం త్రివర్యులు వెంకటేశ్వరరావు పుట్టినరోజు ఆది వారం 82వ పుట్టినరోజు జరుపుకుంటున్న సం దర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ వారికి హృదయపూర్వక పుట్టినరో జు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి సంద ర్భంగా మాట్లాడుతూ వనమా వెంకటేశ్వరరావు తన రాజకీయ ప్రస్తావన గురించి వివరిస్తూ గ్రామస్థాయి సర్పంచి నుండి అంచలంచలుగా ప్రజల అభిమానంతో ఎదుగుతూ రాష్ట్ర మంత్రిగా అయ్యారని,

ప్రజలందరి అభిమానంతో వారు ఆ స్థాయికి చేరుకున్నారని,

తన స్వశక్తితో తన రాజకీయ 60 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని వివాద రహితుడిగా అందరి మనల్ని పొందాడని కొనియాడారు.

వారికి హృదయపూ ర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని గాంధీ ఆకాంక్షించారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
సోమవారం,
నవంబర్ 02 2026

కరీంనగర్‌లో పౌర సరఫరాల శాఖలో భారీ అవినీతి

నిబంధనలకు విరుద్ధంగా 13 మిల్లులకు ధాన్యం కేటాయింపు!

- కమీషనర్ ఆదేశాలను బేఖాతరు చేసిన డీఎస్ఓ.. రూ లక్షల్లో ముడుపుల దందా.
- బ్యాంక్ గ్యారెంటీలు లేవు.. నిల్వలు లేవు.. అయినా అక్రమ కేటాయింపులు.
- బయట మార్కెట్లో ధాన్యం అమ్మేసుకున్న మిల్లర్లు.. డీఎస్ఓ పై సీఐడీకి ఫిర్యాదుకు రంగం సిద్ధం.

కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి:కరీంనగర్:
జిల్లా పౌర సరఫరాల శాఖలో అక్రమాల పర్వం తారాస్థాయికి చేరింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వ నిబంధనలను, ఉన్నతాధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి జిల్లాలోని 13 రైస్ మిల్లులకు ఎలాంటి ధాన్యం నిల్వలు లేకపోయినా అక్రమంగా ధాన్యం కేటాయింపులు జరిపారనే తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కమిషనర్ ఆదేశాలకు తూట్లు.. లంచాల మత్తులో డీఎస్ఓ!
గడువు ముగిసినా సీఎంఆర్ బియ్యం అప్పగించని, టెండర్ ప్యాడీ బాకీ ఉన్న మిల్లులకు ఎలాంటి ధాన్యం కేటాయించవద్దని రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ, కరీంనగర్ డీఎస్ఓ ఆ ఆదేశాలను పూర్తిగా బేఖాతరు చేశారు.
సదరు 13 మంది మిల్లర్ల వద్ద పెద్ద మొత్తంలో ముడుపులు (డబ్బులు) దండుకుని, వారి అడుగులకు మడుగులొత్తుతూ ఈ అక్రమ కేటాయింపులకు పాల్పడ్డారని స్పష్టమైన ఆధారాలు వస్తున్నాయి.
ఈ అక్రమాలపై ఇప్పటికే కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా, డీఎస్ఓ మాత్రం ఏమాత్రం లెక్కచేయకుండా ఆ మిల్లులకు ధాన్యాన్ని కట్టబెట్టడం గమనార్హం.

బ్యాంక్ గ్యారెంటీ లేదు.. బయట మార్కెట్లో దందా!
నిబంధనల ప్రకారం ఎలాంటి బ్యాంక్ గ్యారెంటీలు చెల్లించని మిల్లులకు కూడా యథేచ్ఛగా ధాన్యం కేటాయించారు. ఇలా నిబంధనలకు విరుద్ధంగా దక్కిన ధాన్యాన్ని సదరు మిల్లర్లు ప్రభుత్వానికి అప్పగించకుండా నేరుగా బయట మార్కెట్లో అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. ప్రజాధనాన్ని కొల్లగొడుతున్న ఈ అక్రమ దందాకు పూర్తిగా డీఎస్ఓనే బాధ్యుడిని చేయాలని డిమాండ్ వ్యక్తమవుతోంది.

కాగితాలపైనే షిఫ్టింగ్ నాటకాలు..
నిల్వలు లేని మిల్లులను కాపాడేందుకు అధికారులు నకిలీ డబల్ షిఫ్టింగ్ నాటకాలను తెరపైకి తెస్తున్నారు. మార్కెట్లో ధాన్యం అమ్ముకున్నాక, ఫిజికల్ వెరిఫికేషన్ సమయంలో ఇరుకున పడకుండా ఒక మిల్లు నుండి మరో మిల్లుకు ధాన్యం తరలించినట్లు కాగితాల్లో రికార్డులు సృష్టిస్తున్నారు. మిల్లుకు షిఫ్టింగ్ చూపినప్పటికీ, ఏ వాహనంలో తరలించారు? ఇ-వే బిల్లులు ఎక్కడ? అనే ప్రాథమిక ప్రశ్నలకు కూడా అధికారుల వద్ద సమాధానం కరవైంది.

సీఐడీ తలుపు తట్టనున్న బాధితులు.. తక్షణ విచారణకు డిమాండ్!
అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న సదరు పౌర సరఫరాల అధికారి (డీఎస్ఓ) అక్రమాలపై సీఐడీ ని ఆశ్రయించేందుకు బాధితులు, మిల్లర్లు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.వెంటనే వివాదాస్పదమైన ఆ 13 రైస్ మిల్లులపై క్షేత్రస్థాయిలో 'ఫిజికల్ వెరిఫికేషన్' నిర్వహించాలి.
బ్యాంక్ గ్యారెంటీలు ఇవ్వకుండా, నిల్వలు లేకపోయినా ధాన్యం కేటాయించి, వాటిని బయట అమ్ముకోవడానికి సహకరించిన డీఎస్ఓపై తక్షణమే చట్టపరమైన మరియు శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మిగిత మిల్లర్స్ డిమాండ్ చేస్తున్నారు.

సూరకుంటలో టీడీపీలో చేరిన 40 కుటుంబాలు



ఏపీ స్టేట్ బ్యూరో చింతూరు జోర్దార్ ప్రతినిధి:
సూరకుంట గ్రామానికి చెందిన 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. పేగా ఎంపీటీసీ అభ్యర్థిని సున్నం పార్వతి, గ్రామ పటేల్ తోడేం రామయ్య, గ్రామ పూజారి తోడేం మల్లేశ్వరరావు, కట్టం అశోక్ ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా చింతూరు మండల టీడీపీ అధ్యక్షుడు మహమ్మద్ జమాల్ ఖాన్, మాజీ అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి పార్టీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు.
కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు గ్రామస్తులు తెలిపారు.వారి సమస్యలను ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని జమాల్ ఖాన్ హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సరియం చిట్టిబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు సోడి శ్రీను, టీడీపీ నాయకులు సయ్యద్ ఆసిఫ్, షేక్ రియాజ్, తుర్రం తమయ్య, కుంజా రఘు, తునికి సత్యం, సరియం బ్రహ్మయ్య, రవీంద్రబాబు, మాజీ సర్పంచ్ సోడి ధర్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఉస్మాన్ పాషాకు ఘన సన్మానం

హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మహమ్మద్ ఉస్మాన్ పాషాకు అభినందన సభ నిర్వహించనున్నట్లు హుజురాబాద్ యూనిట్ అధ్యక్షుడు గంజి జయవర్ధన్ తెలిపారు.
హుజురాబాద్‌లోని సిటీ సెంట్రల్ హాల్‌లో యూనిట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో హుజురాబాద్ యూనిట్ అధ్యక్షుడిగా, జిల్లా అధ్యక్షుడిగా సేవలందించిన ఉస్మాన్ పాషా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై తొలిసారిగా హుజురాబాద్‌కు విచ్చేస్తున్న సందర్భంగా ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉస్మాన్ పాషాను సన్మానించనున్నారు. ఈ



కార్యక్రమంలో యూనిట్ కార్యవర్గ సభ్యులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అధ్యక్షుడు గంజి జయవర్ధన్, ప్రధాన కార్యదర్శి కోయల్‌కార్ దుర్గాజీ కోరారు.

క్షేత్రస్థాయి అధ్యయనానికి ఆదిలాబాద్‌కు చేరుకున్న 18 మంది శిక్షణ అధికారులు



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆలిండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్‌కు చెందిన 18 మంది శిక్షణ అధికారులు ఆదిలాబాద్ జిల్లాకు చేరుకున్నారు. కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో సమావేశమైన అధికారులు జిల్లా అభివృద్ధి, ప్రగతి వివరాలను తెలుసు కున్నారు.ఎంసీ హెచ్ఆర్డీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఫౌండేషన్ కోర్సులో భాగంగా మూడు బృందాలుగా ఏర్పడి నేరడిగొండ మండలం కుమారి, తలమడుగు మండలం సుంకిడి, తాంసి మండలం బండల్ నాగపూర్ గ్రామాల్లో క్షేత్రస్థాయి అధ్యయనం చేయనున్నారు.అనంతరం ఆదిలాబాద్ మున్సిపాలిటీలోని 38వ వార్డులో పట్టణాభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించనున్నారు.కుమారి గ్రామానికి చేరుకున్న శిక్షణ అధికారులకు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డి,
సర్పంచ్ గోదావరి లక్ష్మి న్న; ఉప సర్పంచ్ రవి తదితరులు గ్రామ పరిస్థితులు,అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

కలెక్టర్ చొరవతో బాలుడికి ఉచితంగా ఓపెన్ హార్ట్ సర్జరీ



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఏడేళ్ల బాలుడికి కలెక్టర్ రాజర్షి షా చొరవతో హైదరాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ఉచితంగా ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించేందుకు ముందుకొచ్చింది.సుమారు రూ.7 లక్షల ఖర్చుతో కూడిన శస్త్రచికిత్సను ఉచితంగా నిర్వహించారు.
భోరాజ్ మండలం పూసాయి గ్రామానికి చెందిన రేణుక,పాచ్చిరాం దంపతుల కుమారుడు అంజి గుండె వ్యాధితో బాధపడుతున్నాడు.గత నెల 10 న రిమ్స్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పరీక్షించిన వైద్యులు తక్షణమే శస్త్రచికిత్స అవసరమని సూచించారు.ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ సభ్యులు కలెక్టర్‌ను ఆశ్రయించగా,ఆయన ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి ఉచిత చికిత్సకు ఏర్పాట్లు చేశారు.ఇదే శిబిరంలో మరో 40 మంది చిన్నారుల్లోనూ గుండె సంబంధిత సమస్యలను గుర్తించగా, వారికి కూడా దశల వారీగా ఉచిత వైద్య చికిత్సలు అందించేందుకు ఆసుపత్రి యాజమాన్యం అంగీకరించింది. ఈ సందర్భంగా బాలుడి కుటుంబ సభ్యులు కలెక్టర్‌కు, ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచ్‌వో సాధన తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు కేసీఆర్ నాయకత్వం

మళ్లీ రావాలని ప్రజల ఆకాంక్ష

మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణకు కేసీఆర్ నాయకత్వం మళ్లీ రావాలని ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సలాలి అన్నారు.ఆదివారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అలుపెరగని పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేశారని కొనియాడారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుబంధు,రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ వంటి పథకాలతో అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని,ప్రజల తీర్పే అంతిమమని అన్నారు. తెలంగాణ భవిష్యత్తు, అభివృద్ధి,రైతుల సంక్షేమంపై జరుగుతున్న చర్చల్లో కేసీఆర్ నాయకత్వం గురించి ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారని సలాలి తెలిపారు.

ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పరిశీలించిన కలెక్టర్



వరంగల్: జోర్దార్ ప్రతినిధి:వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాల వారీగా జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు సేకరించారు.
ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ సురేష్ బాబు, ఈఈ రాజేందర్, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ నాయకులు

మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యాలయం వేదికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు దేవునూరి నరేష్ ఆధ్వర్యంలో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు గండ్ర వెంకట రమణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే ములకలపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రామస్వామి నాయక్,ఏనుగుల రాకేష్ రెడ్డి,మండల అధ్యక్షుడు బలుగూరి తిరుపతిరావు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చరిత్ర ఘనం-వర్తమానం నిర్లక్ష్యం!



■ 'పాడిపంటలు' మాసపత్రిక విడుదలలో అంతులేని జాప్యం

83 ఏళ్ల ఘన చరిత్ర... రైతాంగానికి విశేష సేవలు అందించిన వారసత్వం... కానీ నేటి పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తోంది.
మొదటి వారంలోనే పాఠకుల చేతికి చేరాల్సిన 'పాడిపంటలు' మాసపత్రిక నెల చివరి వరకు కూడా అందుబాటులోకి రావడం లేదు. ప్రతి నెలా ఇదే జాప్యం... ఇదే నిర్లక్ష్యం!
రైతులకు వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాల్లో విలువైన సమాచారం అందించాల్సిన ఈ ప్రతిష్ఠాత్మక మాసపత్రిక విడుదలలో ఎందుకీ జాప్యం? 83 ఏళ్ల చరిత్ర కలిగిన పత్రిక నిర్వహణలో అధికారుల పర్యవేక్షణ లోపించిందా? పాఠకులకు సకాలంలో పత్రిక అందించాల్సిన బాధ్యతను ఎందుకు విస్మరిస్తున్నారు?
గత వైభవాన్ని చెప్పుకోవడమే కాదు... ఆ ఘనతను వర్తమానంలోనూ నిలబెట్టుకోవాలి. రైతాంగానికి సేవలందించాల్సిన పత్రికే సకాలంలో పాఠకులకు చేరకపోతే దాని లక్ష్యం ఎలా నెరవేరుతుంది?
చరిత్ర ఘనంగా ఉండటం కాదు... సేవలు నిరంతరంగా అందడమే ముఖ్యం. 'పాడిపంటలు' మాసపత్రిక విడుదలలో జాప్యానికి ముగింపు పలికి, ప్రతి నెలా మొదటి వారంలోనే పాఠకులకు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన

పదో తరగతి స్నేహితులు

మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి: జయశంకర్ భూపాల పల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామానికి చెందిన పేరువ్వాల రామారావు (38) ఇటీవల డెంగ్యూ బారినపడి మృతి చెందాడు.
దీంతో ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు ముందుకొచ్చిన అతని పదో తరగతి బ్యాచ్ స్నేహితులు రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
కష్టకాలంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి స్నేహబంధం గొప్ప తనాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పెంతల దేవేందర్,



బత్తిని శ్రీధర్, గడ్డం రత్నాకర్, సన్నపు తిరుపతి, చుక్క తిరుపతి, పసరగొండ వినోద్ కుమార్, శివకుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ బచావో--దేశ్ బచావో కార్యక్రమంలో

పాల్గొన్న వొడితల ప్రణవ్



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:దేశంలో బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ఆరోపించారు.ఆదివారం న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఇండియా కూటమి,
ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓట్ బచావో--దేశ్ బచావో' నిరసన కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని,
ఆయన రాజీ నామా చేయాలని డిమాండ్ చేస్తూ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అనితి అంతం - మా పంతం

నడిగడ్డ రైతాంగానికి సాగునీటి న్యాయం చేయాలి



జోగులాంబ గద్వాల్,జోర్దార్ ప్రతినిధి:నడిగడ్డ రైతాంగానికి సాగునీటి విషయంలో న్యాయం చేయాలని జేఏసీ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆర్డీఎస్‌ను సుంకేసుల బ్యారేజీగా నిర్మించి తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. నెట్టెంపాడు ఎత్తిపోతల సామర్థ్యాన్ని పెంచి రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని, వెల్టూరు, గొందిమల్ల బ్యారేజీలను నిర్మించాలని, చిన్నోనిపల్లి రిజర్వాయర్‌ను ఆర్డీఎస్ కాలువతో అనుసంధానం చేయాలని తీర్మానించారు.
ఈ డిమాండ్ల సాధనకు నవంబర్ 10 నుంచి 25 వరకు ఆర్డీవోల ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రాలు అందించాలని, డిసెంబర్ 1 నుంచి 10 వరకు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయించారు. డిసెంబర్ 12న గద్వాలలో విస్తృతస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలంపూర్ తాలూకా జేఏసీ కన్వీనర్ వై. రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా జేఏసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, సమన్వయకర్త రాఘవాచారి, ప్రకాష్ గౌడ్, చెన్నకృష్ణ, తిమ్మప్ప, మధుసూదన్, నాగదొడ్డి వెంకట్రాములు, మహబూబ్ పాషా, గోపాల్ రెడ్డి, సుబ్బారెడ్డి, గొంగళ్ల ఈశ్వర్, శేషన్ గౌడ్ తదితరులు, రైతులు పాల్గొన్నారు.

జనగణన కులగణనలో బీసీ కాలాన్ని పెట్టకుండా మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

- మూడు డిక్లరేషన్ల హామీలను అమలు చెయ్యకుండా చేతులెత్తిసిన కాంగ్రేస్ ప్రభుత్వం.
- బీసీ కాలాన్ని పెట్టాలి.
- మూడు డిక్లరేషన్లు అమలు చెయ్యాలి.
- బిఎల్ఎఫ్, ప్రజా సంఘాల నాయకుల డిమాండ్.



మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన, కులగణనలో బీసీ కాలాన్ని ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మూడు డిక్లరేషన్ల హామీలను అమలు చేయాలని, ఆదివారం మంచిర్యాల పట్టణంలోని పూలే భవన్లో పసులేటి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన బిఎల్ఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ముఖ్యఅతిథి బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సంకె రవి మాట్లాడుతూ, బీసీ ల జనగణన కులగణనలో బీసీ కాలాన్ని ఏర్పాటు చేయకుండా జనాభా,ఆర్థిక, సామాజిక,రాజకీయ లెక్కలు తియ్యడం లేదనీ, ఫలితంగా బీసీలు భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, బీసీ కాలాన్ని పెట్టకుండా జనాభా లెక్కలు తియ్యడం వల్ల బీసీలకు వచ్చే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.
బీసీ కాలాన్ని పెట్టి పూర్తి స్థాయి వివరాలు నమోదు చెయ్యాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతు, బిసి, ఎస్సి, ఎస్టి,డిక్లరేషన్లు ఏర్పాటు చేస్తామని అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న డిక్లరేషన్లను అమలు చెయ్యకుండా నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.బీసీ కాలాన్ని ఏర్పాటుచేసి,మూడు డిక్లరేషన్లు అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తిసుకురావడానికై ఆందోళన, పోరాటలకు ప్రజలను చైతన్యం చేసేందుకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించామని తెలిపారు. ఈ సమావేశంలో కన్నూరి సమ్మ య్య, దూలం శ్రీనివాస్, ప్రజా ప్రజా ప్రంట్ జైపాల్ సింగ్. ఐ ఆర్ సి పి నాయకులు కె, జయరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు సుందిల్ల మల్లేష్. సామాజిక సంఘాల నాయకులు సరిత రమాదేవి, మహేందర్, తాడూరి పోచన్న, ధర్మన్న,శ్రీనివాస్,స్వామి తది తరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ అయూబ్, నిమ్మాని శేఖర్ రావు, రాష్ట్ర నాయకులు మన్నె బాబురావు,
కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి,హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేణుకుంట్ల అశోక్, మాజీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి,
సర్పంచుల పూ ర్వ అధ్యక్షుడు చల్ల రాకేష్ రెడ్డి, చౌటుపల్లి పీఏ సీఎస్ చైర్మన్ అత్తి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

70 ఏళ్లు దాటిన పెద్దలకు మార్నింగ్ వాక్ ఫ్రెండ్స్ ఘన సన్మానం



- హుజూరాబాద్‌లో వృద్ధుల అనుభవాలకు గౌరవం శాలువాలతో సత్కారం

హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:పెద్దల అనుభవాలు భావితరాలకు మార్గదర్శకమని చాటుతూ హుజూరాబాద్ పట్టణానికి చెందిన మార్నింగ్ వాక్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 70 ఏళ్లు దాటిన పెద్దలను ఆదివారం ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా వృద్ధులకు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.
వయసు పెరిగినా వారి అనుభవం, జ్ఞానం సమాజానికి ఎంతో అవ సరమని కార్యక్రమాన్ని నిర్వహించిన మార్నింగ్ వాక్ ఫ్రెండ్స్ ప్రతినిధులు వర్దినేని రవీందర్ రావు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ వైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు.
ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ సిరంశెట్టి వీరయ్య,సీనియర్ న్యాయవాదులు కేసరి శేషయ్య, కంకణాల భగవాన్ రెడ్డి, ఆవునూరి సమ్మయ్య, కాళ్ల నారాయణ,డాక్టర్ ముక్క కృష్ణమూర్తి,రిటైర్డ్ క్రైమ్ ఎస్సీ జనార్ధన్,
ఎస్. సుధాకర్ రావు, వేల్పుల రత్నం,పలకల ఈశ్వర్ రెడ్డి, చీటీ ప్రహ్లాద రావు,డాక్టర్ విష్ణుదాస్ గోపాల్ రావు, కేశిరెడ్డి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయిజ సింగిల్ విండో చైర్‌పర్సన్‌గా సుజాత,వైస్ చైర్‌పర్సన్‌గా దేవేంద్ర

జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) నూతన పాలకవర్గాన్ని ఎంపిక చేశారు. ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ప్రతిపాదన మేరకు చైర్‌పర్సన్‌గా సంకాపురం గ్రామానికి చెందిన సుజాత, వైస్ చైర్‌పర్సన్‌గా అయిజకు చెందిన హెచ్. దేవేంద్ర నియమి తులయ్యారు.డైరెక్టర్లుగా పద్మమ్మ, నడిపి నాగన్న, ఎన్. చిన్న రాముడు, హెచ్. హనుమన్న, హెచ్. పద్మమ్మ, కమ్మరి రాముడు, గొల్ల వెంకటేష్, కె. నర్సింహులు, టీ. తాయన్న, కుర్వ చెవిటి రంగన్న, దాసరి బజారన్న ఎంపికయ్యారు.

వాహనదారునికి హెల్మెట్ తప్పనిసరి



- మొగులపల్లి ఎస్సై ఎం సురేష్

మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి: ప్రతి ఒక్క వాహనదారునికి హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని మొగుల పల్లి ఎస్సై ఏం సురేష్ అన్నారు. ఆదివారం మండలంలోని పోతుగల్ గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వాహనాలను స్వాధీనం చేసుకొని, వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు సరైన విధంగా ఉండేలా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. శరీరంలో ఏ అవయవానికి గాయమైన సరిచేసుకోవచ్చు కానీ,
తలకు దెబ్బ తగిలితే చాలా ప్రమా దమని, ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా హెల్మె ట్ ధరించి , గమ్యస్థానాలకు చేరాలని పేర్కొన్నారు. ఆయనతో పాటు చిట్యాల ఎస్ఐ, టేకుమట్ల ఎస్సై తో పాటు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు గర్జన సభకు తరలి వెళ్లిన భరోసా నాయకులు



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఆదివారం ఆదిలాబాద్‌లో రైతులకు మద్దతుగా నిర్వహిస్తున్న “రైతు గర్జన” కార్యక్రమానికి బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య, ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఆదిలాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.
వెళ్లిన వారిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, సీనియర్ నాయకులు ఎరుకల సుందర్ రావు, దాసరి శ్రీనివాస్, 13వ వార్డు బీఆర్ఎస్ నాయకులు, ఆసం అఖిల్, ఎం.డి. హనీఫ్ పాషా, గజేందర్, దుండ్ర రవికుమార్ తదితరులు తరలివెళ్లారు.

సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ కన్నుమూత

మంథని ప్రెస్ క్లబ్ లో విషాద ఛాయలు



(మంథని, జోర్దార్ ప్రతినిధి)
మంథని ప్రెస్ క్లబ్ సీనియర్ సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ (47) అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆయన మరణంతో మంథని జర్నలిస్ట్ వర్గంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రామ్ కుమార్ విద్యార్థి దశ నుంచే అనేక సామాజిక ఉద్యమాల్లో కీలకంగా పనిచేశారు.
అనంతరం సుదీర్ఘ కాలం పాటు మంథని కేంద్రంగా జర్నలిస్టుగా వివిధ దినపత్రికల్లో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం చొరవ చూపారు. పేద ప్రజల గొంతుకగా, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలను తెలియజేయడంలో ఆయన ముందుండేవారు. సామాజిక స్పృహ, నిజాయితీ, నిర్భయ జర్నలిజం ఆయన ప్రత్యేకత.
మంథనిలో జరిగిన అనేక ఉద్యమాల్లో, ప్రజా సమస్యల పోరాటాల్లో ఆయన క్రియాశీల పాత్ర పోషించారు. ఆయన మృతి పట్ల మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ ఉపాధ్యక్షులు బర్ల సంపత్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య సహాయ కార్యదర్శి గంధం అంజి బాబు కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు మారుతి కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాపు, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, ఓజ్జల శ్రీనివాస్ లింగాల సురేష్ దొరగోర్ల రవీందర్ కేసారపు రవి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మంత్రి వివేక్ వెంకటస్వామి చెన్నూరు నియోజకవర్గ ప్రజలకు గోదావరి నుండి ఇసుకను ఉచితంగా ఇవ్వాలి



- లేదంటే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తాం.
- బిజెపి నాయకుల హెచ్చరిక.

మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి వివేక్ వెంకటస్వామి, చెన్నూరు నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, చెన్నూరును అనుకొని ఉన్న గోదావరి నుండి ఉచితంగా ఇసుకను అందించే ఏర్పాటు చేయాలని, మంచిర్యాల జిల్లా బిజెపి అధికార ప్రతినిధి గర్రెపల్లి వెంకట నరసయ్య డిమాండ్ చేశారు.ఆదివారం చెన్నూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ, చెన్నూర్ పట్టణ తలాపున ఉత్తర వాహిని గోదావరిని ఆనుకొని ఉండగా ఇసుక కోసం గ్రామీణ,పట్టణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనల మేరకు గోదావరి నది నుండి స్థానిక పట్టణ, గ్రామీణ ప్రాంత వాసులకు ఇంటి నిర్మాణాలకై ఉచితంగా ఇసుకను ఇవ్వాలని స్పష్టమైన జీవోలు వున్నా, వాటిని తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర ప్రాంతాలకు చెన్నూరు నుండి ఇసుకను అక్రమంగా తరలించి అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు.గతంలో గోదావరి నది నుండి సింగరేణి సంస్థ ఇసుకను తరలించవద్దని పట్టణ వాసులు అడ్డుకున్న ఘటనలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలో నుండి అక్రమ ఇసుక రవాణా సాగుతోందని,అనేక మార్లు పోలీసులు పట్టుకొని కేసులు నమోదు చేసిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు.ఇప్పటికైనా మంత్రి వివేక్, స్పందించి నియోజకవర్గ స్థానిక ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలని, లేదంటే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్నీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

ట్రాక్టర్ బోల్తా రైతుకు తీవ్ర గాయాలు



జోగులాంబ గద్వాల జిల్లా:ఎన్‌హెచ్ 44 వేముల స్టేజ్ సమీపంలో ఆదివారం సాయంత్రం తీవ్ర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.
పుట్టన్‌దొడ్డి గ్రామానికి చెందిన పరంధామ రెడ్డి కుమారుడు నాగేశ్వర్ రెడ్డి వ్యవసాయ పనులు ముగించుకుని ట్రాక్టర్‌పై ఇంటికి తిరిగి వస్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది.
ట్రాక్టర్ ఛాతీపై పడటంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కోదండాపూర్ ఎస్సై వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితుడిని మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు.
ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నారు.

బీపావళి సందర్భంగా 143 మంది ఖైదీలకు పెరోల్



గాంధీనగర్: దీపావళి పండుగ సందర్భంగా అర్హులైన 143 మంది ఖైదీలకు గుజరాత్ ప్రభుత్వం పెరోల్ మంజూరు చేసింది. ధంతేరస్ అయిన నవంబర్ 6న వారిని విడుదల చేయనున్నది. దీంతో ఆ ఖైదీలు తమ కుటుంబాలతో కలిసి 15 రోజులు ఉండనున్నారు. తమ వారితో కలిసి దీపావళి జరుపుకుంటారు. ఖైదీల సంక్షేమం, జైలు సంస్కరణల కార్యక్రమంలో భాగంగా అర్హులైన ఖైదీలు వారి కుటుంబాలతో కలిసి దీపావళి జరుపుకునే అవకాశాన్ని కల్పించాలని గుజరాత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవి మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న 143 మంది అర్హులైన ఖైదీలకు 15 రోజుల దీపావళి పెరోల్‌ను మంజూరు చేశారు. వీరిలో 60 ఏళ్లు పైబడిన 103 మంది పురుషులు, 40 మంది మహిళలు ఉన్నారు. నవంబర్ 6న ధంతేరస్ రోజున వారు విడుదల కానున్నారు. 15 రోజులపాటు తమ కుటుంబాలతో కలిసి ఉండటంతో పాటు దీపావళిని జరుపుకుంటారు. ఆ తర్వాత జైళ్లకు తిరిగి చేరుకుని తమ శిక్షను కొనసాగిస్తారు.
కాగా, గుజరాత్ ప్రభుత్వం 2003 నుంచి ప్రతి సంవత్సరం అర్హులైన ఖైదీలకు దీపావళి సందర్భంగా 15 రోజుల పెరోల్‌ను మంజూరు చేస్తున్నది. అర్హులైన మహిళా ఖైదీలు, 60 ఏళ్లు పైబడిన అర్హులైన పురుషులకు ఇది లభిస్తుంది. దీని కోసం సంబంధిత నియమ నిబంధనలతో పాటు కొన్ని మార్గదర్శకాలను ఆ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది

ఏదీ.. గుర్తింపు?



నేతి బీరలో నేయి దొరకనట్లే
తీయని మాటల్లో తీపి ఫలం కొంచమే...
చెప్పడానికే గొప్పలు గానీ,
ఇవ్వడానికి చేతులు రావు.

కష్టం తో ప్రతిఫలం కోసం
ఆరోగ్య నష్టంతో గుర్తింపు కోసం..

ఎంత చేసినా దొరకంది ప్రతిఫలం,
ఏమి చేసినా దొరకనిది
గుర్తింపు ఫలం.

ఇక్కడ అంతా కనికట్టు
వ్యక్తంకాని లోగుట్టు
భజన చేస్తేనే దక్కును గుర్తింపు స్థానం
లేకుంటే చెల్లని నోటు వలె కనీస గౌరవం.

కష్టంను నమ్ముకున్న వాడు
శ్రమతో కష్టించి పని చేస్తే
శ్రమకు తగ్గ ఫలితం కానరాదు ఎందుకు?
ఆ శ్రమను పైవారు గుర్తించరు ఎందుకు?



ఎన్.రాజేష్-కవి, జర్నలిస్ట్,
హైదరాబాద్-9849335757.

ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ రైతు గర్జన

■ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

■ రైతుల సమస్యలపై గళమెత్తిన నేత



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కాలేజ్ మైదానంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గర్జన సభ జనసందోహంతో కిక్కిరిసింది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లాలో పత్తి, సోయా, కంది రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకే సభకు వచ్చినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతు డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన 34 హామీలను అమలు చేయడంలో విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రైతుబీమా, సాగునీరు, విద్యుత్ సరఫరా వంటి అంశాల్లో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. యూరియా కొరత, పంటల సాగు సమస్యలు, రైతుల ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.అలాగే జిల్లాలోని పెన్‌గంగా,గోదావరి, ప్రాణహిత నదుల నీటిని వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. చనాకా–కొరాట ప్రాజెక్టు కాలువల నిర్మాణం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. సీసీఐ కొనుగోళ్లు,సింగరేణి వ్యవహారాలపై కూడా కాంగ్రెస్,బీజేపీలను విమర్శిస్తూ,రైతుల సమస్యలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రైతుల సమస్యలను పరిష్కరించి తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

తెలంగాణ పాటలతో మారుమోగిన సభ

రైతు గర్జన సభలో తెలంగాణ పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రముఖ గాయకులు మానుకోట ప్రసాద్, మధుప్రియతో పాటు పలువురు కళాకారులు తమ ఆటపాటలతో సభికులను అలరించారు. కేసీఆర్, కేటీఆర్, రైతాంగం, తెలంగాణ ఉద్యమాలపై ఆలపించిన పాటలకు సభకు హాజరైన ప్రజలు ఉత్సాహంగా స్పందించారు. దీంతో డైట్ కాలేజ్ మైదానం పాటలు, నినాదాలతో హోరెత్తింది.

ఓటు చోరీపై బీజేపీని ప్రశ్నించని బీఆర్ఎస్‌ది ఏ వైఖరి?




■ బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేననే అనుమానాలు..

కేటీఆర్ రైతు సభపై కాంగ్రెస్ నేతల విమర్శలు

జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి:దేశవ్యాప్తంగా ఓటు చోరీ అంశంపై బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంటే, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఈ అంశంపై తన వైఖరిని స్పష్టం చేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మోలుగూరి సదయ్య విమర్శించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో నవంబర్ 1న ఢిల్లీలో ఓటు చోరీకి వ్యతిరేకంగా భారీ ప్రదర్శన నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ చేస్తున్న ఓటు చోరీ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఇప్పటివరకు ఎన్నికల సంఘాన్ని గానీ, బీజేపీని గానీ ప్రశ్నించకపోవడం వెనుక అంతర్యమేమిటని నిలదీశారు. ఈ అంశంపై బీఆర్ఎస్ తన స్పష్టమైన వైఖరిని తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.ఓటు చోరీ అంశంలో బీజేపీని బీఆర్ఎస్ ఖండించకపోవడంతో ఆ రెండు పార్టీలు ఒక్కటేననే అనుమానాలు ప్రజల్లో బలపడుతున్నాయని ఆరోపించారు. ఒకవైపు ఢిల్లీలో ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగిస్తుంటే, మరోవైపు ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతు సభ నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందంటూ కేటీఆర్ చేస్తున్న ఆరోపణలను సదయ్య ఖండించారు. ఎలినో ప్రభావాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆపాదిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రైతుల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా నిర్మాణాత్మక సూచనలు చేయాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిషరామారావు,

మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగ శ్రీకాంత్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దొగ్గల భాస్కర్, అన్నం ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు ఘటనతో బాలికలకు భద్రత కరువు?



ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, బాలికల భద్రతపై మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలోనే పదో తరగతి విద్యార్థినిపై జరిగిన దారుణ దాడి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో తీవ్ర కలకలం రేపుతోంది. అనంతపురం జిల్లా రాప్తాడులోని ప్రభుత్వ పాఠశాలలో ఓ విద్యార్థినిపై దుండగుడు రంపంతో దాడి చేసి ముఖంపై తీవ్ర గాయాలు చేయడం అమానుషం .ఈ ఘటనలో బాధిత బాలిక తీవ్రంగా గాయపడగా, దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థినికి కూడా గాయాలయ్యాయి. గాయపడిన బాలికలను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

అనంతపురం జిల్లా రాప్తాడులోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిపై వరుసకు సోదరుడు వరుస అయ్యే ఓ దుండగుడు దారుణంగా దాడికి పాల్పడ్డాడు. రంపంతో బాలిక ముఖంపై కోసిన ఘటన మన పాఠశాలల భద్రతకు అద్దం పడుతూ ఉంది . ఈ దాడితో విద్యార్థిని తీవ్రంగా గాయపడింది. ఘటనను చూసి అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో బాలిక కూడా గాయాలపాలైంది.

ఒక్కసారిగా పాఠశాల ప్రాంగణంలో చోటుచేసుకున్న ఈ ఘటనతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురైనారు గాయపడిన బాలికలను వెంటనే ఆసుపత్రికి బెంగుళూరు మణిపాల్ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నారు.

పిల్లలను నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తున్న తల్లిదండ్రులకు ఈ ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పాఠశాలలు విద్యార్థులకు భద్రత కల్పించాల్సిన ప్రదేశాలు. అలాంటి చోటే బాలికపై ఇంతటి దారుణ దాడి జరగడం ఉమ్మడి తెలుగు రాష్ట్రంలలో ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ లో శాంతిభద్రతల పరిస్థితిపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.

పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అనుమానాస్పద వ్యక్తులు పాఠశాల ప్రాంగణాల్లోకి ఎలా ప్రవేశిస్తున్నారు? విద్యార్థినులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్నలకు ఏ పి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రతపై ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు మధ్య వ్యత్యాసం ఉందా? అనే చర్చకు రాప్తాడు ఘటన మరోసారి కారణమైంది.ఈ దారుణ ఘటనకు పాల్పడిన నిందితులను పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టు చేయాలి. బాలికకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి. పాఠశాలల్లో భద్రతా చర్యలను సమీక్షించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలి.

చదువుకోవడానికి బడికి వెళ్లిన చిన్నారులపై దాడులు జరిగితే.. ది

ఆ భయాన్ని ఎవరు పోగొడతా రు? ప్రభుత్వ పాఠశాలలే సురక్షితం కాకపోతే తల్లిదండ్రులు తమ పిల్లలను ఎక్కడికి పంపాలి? రాప్తాడు ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యత వహించాలి.

కామిడి సతీష్ రెడ్డి
జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా

సోలార్ పవర్ ప్లాంట్‌లో వరుస చోరీలు



■ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్ఐ

ఆవుల తిరుపతి

(వీణవంక జోర్దార్ ప్రతినిధి)వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న సోలార్ విద్యుత్ ప్లాంట్‌లో కేబుల్ వైర్ల చోరీ కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు పలుమార్లు ప్లాంట్ వద్దకు వచ్చి కేబుల్ వైర్లను కత్తిరించి అపహరించారు. గతంలో రెండుసార్లు చోరీకి పాల్పడిన దుండగులు, ఈ నెల 30, 31 తేదీల్లోనూ మరోసారి వైర్లను దొంగిలించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

కలవేణి రాధిక భర్త రాజసర్సుకు చెందిన సోలార్ ప్లాంట్‌లో జరిగిన ఈ చోరీల్లో సుమారు రూ.90 వేల విలువైన కేబుల్ వైర్లు అపహరణకు గురైనట్లు ఫిర్యాదుదారుడు కలవేణి గణేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు వీణవంక పోలీసులు గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసి, నిందితులను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టమని ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

కిసాన్ మేళాలకు గ్రహణం!

కొన్ని జిల్లాల్లో ఇంకా ప్రారంభం కాని నిర్వహణ..
మురిగిపోతున్న ఆత్మ నిధులు?
రైతులకు అందాల్సిన అవగాహన కార్యక్రమాలు ఎక్కడ?
నిధుల వినియోగంపై అధికారుల నిర్లక్ష్యమెందుకు?



(జోర్దార్ ప్రత్యేక కథనం: కరీంనగర్, హైదరాబాద్, నిజామాబాద్,వరంగల్, ఖమ్మం)

రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యంత్రాలు, ప్రభుత్వ పథకాలపై వివరించేందుకు ప్రభుత్వం కిసాన్ మేళాలను నిర్వహిస్తోంది. అయితే ఈ కార్యక్రమాల నిర్వహణలో కొన్ని జిల్లాల్లో తీవ్ర జాప్యం జరుగుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రైతులకు ఉపయోగపడాల్సిన కిసాన్ మేళాలను నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కొన్ని జిల్లాల్లో ఇంకా నిర్వహణ ఊసే లేదు!

రాష్ట్రవ్యాప్తంగా కిసాన్ మేళాల నిర్వహణకు చర్యలు చేపట్టాల్సి ఉండగా, కొన్ని జిల్లాల్లో మాత్రం ఇప్పటికీ కార్యక్రమాల నిర్వహణపై స్పష్టత కనిపించడం లేదని తెలుస్తోంది. ఒకవైపు వ్యవసాయంలో కొత్త పద్ధతులు అందివుచ్చుకోవాలని రైతులకు సూచిస్తున్న అధికారులు, మరోవైపు రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే అవగాహన కార్యక్రమాల నిర్వహణలో ఎందుకు వెనుకబడుతున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

మురిగిపోతున్న ఆత్మ నిధులు?

వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ద్వారా రైతులకు శిక్షణ, క్షేత్రస్థాయి ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు, కిసాన్ మేళాల నిర్వహణ వంటి కార్యకలాపాలకు నిధులు కేటాయిస్తారు. ఈ నిధులను నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా వినియోగించి రైతులకు ప్రయోజనం చేకూర్చాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది.అయితే కొన్ని జిల్లాల్లో కార్యక్రమాలు నిర్వహించకపోవడం, నిర్వహణలో జాప్యం జరుగుతుండటంతో కేటాయించిన నిధుల వినియోగంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ కార్యక్రమాలు ఎందుకు నిర్వహించడం లేదు? కేటాయించిన బడ్జెట్ ఎంత? ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు? ఇంకా ఎంత మొత్తం మిగిలి ఉంది? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

రైతులకు అందాల్సిన ప్రయోజనాలు ఎక్కడ?

కిసాన్ మేళాల ద్వారా రైతులకు శాస్త్రవేత్తల సలహాలు, పంటల సాగులో మెళకువలు, చీడపీడల నివారణ, నేల పరీక్షలు, నీటి యాజమాన్యం, ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించే అవకాశం ఉంటుంది. కానీ కార్యక్రమాల నిర్వహణలో జాప్యం జరిగితే రైతులు ఈ అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉంది.కేవలం కాగితాలపై కార్యక్రమాలు నిర్వహించినట్లు చూపించకుండా, క్షేత్రస్థాయిలో రైతుల భాగస్వామ్యంతో మేళాలు నిర్వహించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉన్నతాధికారులు స్పందించాలి!జిల్లాలవారీగా కిసాన్ మేళాల నిర్వహణపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించాలి. ఏ జిల్లాలో ఎన్ని కార్యక్రమాలు నిర్వహించారు? ఎక్కడ నిర్వహించలేదు? ఆత్మ నిధుల కేటాయింపులు, ఖర్చుల వివరాలు ఏమిటి? అనే అంశాలపై సమగ్ర నివేదిక తెప్పించుకోవాలి.నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారుల బాధ్యతను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, మిగిలిన జిల్లాల్లో వెంటనే కిసాన్ మేళాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.రైతుల కోసం కేటాయించిన నిధులు రైతులకే ఉపయోగపడాలి. కిసాన్ మేళాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలోకి రావాలి. ఆత్మ నిధుల వినియోగంపై పారదర్శకత తీసుకురావాలి.

వెన్ను నొప్పికి అసలు కారణాలు ఏమిటి

ఎలాంటి జాగ్రత్తలను పాటించాలి



వెన్నునొప్పి అనేది ఎముకలు, కీళ్ల వైద్యులు తరచూ పరిష్కరించే సమస్యల్లో ఒకటి. అయితే ఈ నొప్పికి కారణం అందరిలో ఒకేలా ఉండదు. వెన్నెముకలోని డిస్కులకు సంబంధించిన సమస్యలు, వయసు పెరిగే కొద్దీ వచ్చే మార్పులు, శారీరక శ్రమ లేదా క్రీడల సమయంలో కండరాలు పట్టేయడం, కండరాలు బలహీనంగా ఉండడం, సరైన భంగిమలో కూర్చోకపోవడం వంటి అనేక అంశాలు వెన్ననొప్పికి కారణం అవుతాయి. కొందరిలో ఒకటి కంటే ఎక్కువ కారణాలు కూడా కలిసి ఉండే వీలు ఉంటుంది.

కండరాల పనితీరు ఎలా ఉంటుంది..

శరీరంలోని పొత్తికడుపు కండరాలు, వెన్ను కండరాలు, కటి ప్రాంతంలోని కండరాలు, శ్వాసకు తోడ్పడే డయాఫ్రాగమ్ వంటి కండరాల సమూహాన్ని కోర్ కండరాలు అంటారు. ఇవి వెన్నెముకకు ఆధారంగా నిలుస్తూ శరీరానికి స్థిరత్వాన్ని అందిస్తాయి. ఈ కండరాలు బలహీనంగా ఉన్నప్పుడు కూర్చున్న స్థానం నుంచి లేవడం, నేలపై ఉన్న వస్తువులను ఎత్తడం, శరీరాన్ని తిప్పడం, ఎక్కువసేపు కూర్చోవడం, నిలబడడం లేదా నడవడం వంటి సాధారణ పనులు కూడా ఇబ్బందిగా మారతాయి. ముఖ్యంగా ముందుకు వంగి వస్తువులను ఎత్తేటప్పుడు నొప్పి పెరిగే అవకాశం ఉంటుంది. కండరాల్లో తగినంత బలం, శక్తి లేకపోతే గాయాల ప్రమాదం కూడా పెరుగుతుంది.

వెన్ను నొప్పి ఎలా తగ్గుతుంది..

వెన్ననొప్పికి అసలు కారణం ఏమిటో గుర్తించడం కొన్నిసార్లు వైద్య పరీక్షలు, స్కానింగ్ చేసిన తర్వాత కూడా కష్టంగా ఉంటుంది. ఎందుకంటే ఈ సమస్యకు ఒకటి కంటే ఎక్కువ కారణాలు ఉంటాయి. అయితే కోర్ కండరాలను బలోపేతం చేయడం వల్ల చాలామందిలో వెన్ననొప్పి తగ్గుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనికోసం వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, నొప్పి తీవ్రత, కండరాల బలాన్ని పరిశీలించి తగిన వ్యాయామ ప్రణాళిక రూపొందించుకోవాలి. మాడిఫైడ్ ప్లాంక్స్, బ్రిడ్జెస్, అబ్డామినల్ బ్రేసింగ్ వంటి వ్యాయామాలు కోర్ కండరాల బలాన్ని పెంచేందుకు ఉపయోగపడతాయి. అయితే ఏ వ్యాయామం చేయాలి, ఎంత తీవ్రతతో చేయాలి అనేది వ్యక్తి పరిస్థితిని బట్టి నిర్ణయించాలి.

జాగ్రత్తలు తప్పనిసరి..

వ్యాయామాలతోపాటు కూర్చునే, నిలబడే భంగిమను సరిచేసుకోవడం కూడా ముఖ్యం. వస్తువులను ఎత్తేటప్పుడు సరైన పద్ధతిని పాటించడం, వెన్నుపై అనవసరమైన ఒత్తిడి పడకుండా చూసుకోవడం, రోజువారీ పనుల్లో అవసరమైన మార్పులు చేసుకోవడం వల్ల నొప్పిని నియంత్రించవచ్చు. కోర్ కండరాల బలహీనత ఒక్కటే వెన్ను నొప్పికి కారణం కాదని గుర్తుంచుకోవాలి. ప్రతి ఒక్కరిలో నొప్పికి దారితీసే అంశాలు వేర్వేరుగా ఉంటాయి. కాబట్టి వైద్య పరీక్షల ఆధారంగా కారణాన్ని గుర్తించి, తగిన వ్యాయామాలు, భంగిమలో మార్పులు, జాగ్రత్తలతో సమస్యను నిర్వహించుకోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు

నల్లమల పిల్లికి ఎలుకలు పట్టడం కూడా చేతనైతలేదా



ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో ఏడుగురు చిన్నారులు మృతిచెందడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 'బంగారం లాంటి 24 మంది చిన్నారులు అగ్నిప్రమాదంలో ఆగమయ్యారు. ఏడుగురు పిల్లలు చనిపోయారు. మిగతా చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. ఆ పిల్లల కుటుంబాలకు పార్టీ తరఫున కొంత ఆర్థిక సాయం అందించి ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాం' అని తెలిపారు.ఆదిలాబాద్ డైట్ మైదానంలో నిర్వహించిన రైతు గర్జన సభలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిమ్స్ అగ్నిప్రమాద ఘటనకు ఎలుకలే కారణమని ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. 'పిల్లలు ఎందుకు చనిపోయారని అడిగితే ఎలుకలట.. ఎలుకల వల్ల ఏడుగురు పిల్లలు చనిపోయారట. మరి ఈ రాష్ట్రాన్ని నడుపుతున్నది నల్లమల్ల పిల్లి కదా? ఆ నల్లమల్ల పిల్లికి ఎలుకలను కూడా పట్టడం చేతకావడం లేదా? ఎలుకలను పట్టడా నికి కూడా సాధ్యం కావడం లేదా? ఇంకెందుకు నువ్వు ముఖ్యమంత్రి?' అంటూ రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'ఆ బంగారు ప్రాణాలను ఎవరు తిరిగి తెచ్చిస్తారు ముఖ్యమంత్రి గారూ? మీ ప్రభుత్వానికి సిగ్గుందా? కనీస సంస్కారం ఉందా?' అని ప్రశ్నించారు.

రిమ్స్ ఘటనలో బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని కేటీఆర్ తెలిపారు. జోగు రామన్న, కోవాలక్ష్మి, అనిల్ జాదవ్, సత్యవతి రాథోడ్ తదితరులు బాధిత కుటుంబాల తరఫున పరిహారం చెల్లించాలని కోరారని చెప్పారు. 'కనీసం ఆ పిల్లలను కాపాడలేకపోయారు.

సర్వే సమయంలో ఊరెళ్లిన వారి ఓట్ల రద్దు! - డిక్లరేషన్ ఫారంపై సంతకం లేదంటూ లక్షల అర్జీలపై వేటు

హైదరాబాద్ :తల్లి మరణించడంతో ఊరికెళ్లిన ఓ కుటుంబంలో 10 ఓట్లు రద్దయ్యాయి. వివాహ వేడుక కోసం బంధువుల గ్రామానికెళ్లిన మరో కుటుంబంలోని అందరి పేర్లను ఓటర్ల జాబితా నుంచి పూర్తిగా తొలగించారు. హైదరాబాద్?లో ఎస్?ఐఆర్? ప్రక్రియలో భాగంగా నిర్ణీత గడువులోపు ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించలేక ఇలా ఓటు హక్కు కోల్పోయిన బాధితులు కోకొల్లలుగా దర్శనమిస్తున్నారు. ఈ లోపాలను సరిదిద్దడం కోసం అధికారులు తిరిగి ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నా, డిక్లరేషన్ ఫారానికి సంబంధించిన సమస్యల కారణంగా ఆ ప్రయత్నాలూ ఫలించడం లేదు. 'నేను మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను' అని డిక్లరేషన్? ఫారంపై సంతకం పెడితే, చట్టప్రకారం తప్పుచేసినట్లే అవుతుందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వేలాది ఓటు నమోదు దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నా యి.పలువురు ఓటర్ల తొలగింపు కథనాలివీభోలక్‌పూర్‌లో నివసించే సాయిబాబా కుటుంబంలో ఎస్ఐఆర్?కు ముందు 11 మంది ఓటర్లు ఉండేవి. అయితే ఓటరు సర్వే తర్వాత ఒక్కరి పేరు మాత్రమే జాబితాలో మిగిలింది. అధికారులు ఇచ్చిన ఎన్యూమరేషన్? పత్రాల్లో వివరాలు రాసి, తిరిగి సమర్పించే సమయానికి సాయిబాబా తల్లి మరణించారు. దీంతో అతని కుటుంబమంతా నగరం నుంచి సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చింది. తిరిగొచ్చేసరికి ఎన్యూమరేషన్ పత్రాలను స్వీకరించే గడువు ముగిసింది. దీంతో ముసాయిదా ఓటర్ల జాబితాలో అతని కుటుంబంలోని ఓట్లన్నీ రద్దయ్యాయి.పాత రామంతాపూర్‌కు చెందిన రాజు, అతని భార్య



ఓటర్ సర్వే జరిగే సమయంలో వ్యక్తిగత కారణాలతో తమ సొంతూరికి వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత ఎన్యూమరేషన్ పత్రాలను ఇచ్చేందుకు వెళ్లగా, గడువు ముగిసిందన్నారు. దీంతో వారిద్దరి ఓట్లు రద్దయ్యాయి.మలక్‌పేటలో నివసించే ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబంలో 10 ఓట్లుండగా, పలు కారణాల వల్ల ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వడానికి ఆలస్యమైంది. దీంతో అందరి ఓట్లు రద్దయ్యాయి."నా వయస్సు 70 ఏళ్లు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించినప్పటి నుంచి నేను ఓటు వేస్తూనే ఉన్నాను. సర్వే సమయంలో నా ఓటు రద్దయింది. దాన్ని పునరుద్ధరించుకోవ డానికి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాను. ఆధార్ కార్డును కూడా సాక్ష్యంగా అంగీకరించడం లేదు. ఇన్నాళ్లూ ఓటు వేసిన నేను, ఇంకా బతికే ఉన్నా చనిపోయిన వ్యక్తిగా పరిగణిస్తున్నట్లు ఉంది" - షేక్ మహబూబ్, భోలక్‌పూర్‌మేం తప్పు డు ద్రువీకరణ ఎందుకివ్వాలి?ఓటరు నమోదు కోసం ఫారం-6లో దరఖాస్తుదారులు తమ వివరాలు నింపి, ఫొటోను జత చేసి, చివరలో సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ ఫారంతో పాటు మరో పత్రంపైనా సంతకం చేయాల్సి ఉంటుంది. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల ఓట్ల వివరాలు నమోదు చేయాలి. లేదంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి జత చేయాలి. వీటితో పాటు "నేను తొలిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను" అని పేర్కొంటూ చివర్లో డిక్లరేషన్? ఫారంపై సంతకం పెట్టాలి.ఎన్యూమరేషన్? పత్రాలు తిరిగివ్వకపోవ డం, తల్లిదండ్రులు లేదా పూర్వీకుల ఓట్లతో మ్యాపింగ్ చేసుకోకపోవడం లేదా బీఎల్వోల నిర్లక్ష్యం వంటి కారణాలతో ఓటు హక్కు కోల్పోయిన బాధితులు డిక్లరేషన్ ఫారంపై సంతకం చేయడానికి అభ్యంతరం తెలుపుతున్నారు. తమ ఓట్లు రద్దు చేస్తే, తిరిగి నమోదు చేసుకోవడానికి తామెందుకు తప్పుడు ద్రువీకరణ ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. ఎస్?ఐఆర్?కు ?ముందు హైదరాబాద్? మహానగర ఓటరు జాబితాలో 1,14,15,542 ఓటర్లుండగా, ముసాయిదా జాబితాలో ఆ సంఖ్య 71,15,441గా నమోదైంది.

సూర్యాపేటలో 150 కిలోల గంజాయి పట్టివేత.. ఇద్దరి అరెస్ట్



సూర్యాపేట, నవంబర్ 1: జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి లభ్యమవడం కలకలం రేపింది. 150 కిలోల గంజాయిని తరలిస్తున్న యువకులను కోదాడ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.సూర్యాపేట జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు.. జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో 150 కేజీల గంజాయిని తరలిస్తున్న ఐదుగురు యువకుల ముఠాపై పోలీసులు దాడి చేశారు. కాగా.. ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా.. మరో ముగ్గురు పరారయ్యారు. ఈ మేరకు నిందితుల నుంచి 150 కిలోల గంజాయి, రెండు ఫోన్లు, ఓ కారును స్వాధీనం చేసున్నారు. రాజమండ్రి నుంచి బెంగళూరుకు గంజాయిను తరలిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా.. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ దందాతో ఎవరెవరికి సంబంధం ఉంది. ఇంత పెద్ద మొత్తంలో గంజాయి వీరికి ఎలా లభించింది అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ ఆస్ట్రేలియా బృందం



హైదరాబాద్ :బీఆర్ఎస్ ఆస్ట్రేలియా బృందం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా బృందం సభ్యుడు వంశీ సాధు కుటుంబంలో జరగనున్న వివాహ వేడుకకు హాజరు కావాలని కేటీఆర్‌ను ఆహ్వానించారు. ఆస్ట్రేలియాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, తెలంగాణ సమాజ అభ్యున్నతికి బీఆర్ఎస్ ఆస్ట్రేలియా చేస్తున్న కృషిని కేటీఆర్ అభినందించారు. విదేశాల్లో ఉంటూ పార్టీ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు చేస్తున్న కృషిని ప్రశంసించారు.తమ నాయకుడు కేటీఆర్ ఆస్ట్రేలియా బీఆర్ఎస్ బృందం చేస్తున్న సేవలను అభినందించడం ఎంతో సంతోషంగా, ప్రోత్సాహకరంగా ఉందని బీఆర్ఎస్ ఆస్ట్రేలియా వ్యవస్థాపక అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులోనూ పార్టీ అభివృద్ధికి, తెలంగాణ సమాజ సేవకు మరింత అంకితభావంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. కేటీఆర్‌ను వంశీ సాధు , దీక్షిత ,తమ కుటుంబ సభ్యులతో కలిశారు.

హైదరాబాద్‌లో అండాల దందా గుట్టురట్టు.. 43 మంది మహిళలకు విముక్తి

హైదరాబాద్ : హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర అండాల సేకరణ రాకెట్ బట్టబయలు నిందితుల చెర నుంచి 43 మంది మహిళలకు విముక్తి కల్పించిన పోలీసులు ప్రధాన నిర్వాహకులతో సహా మొత్తం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలపై లోతుగా దర్యాప్తు నకిలీ ఆధార్ కార్డులు, పత్రాలు సృష్టించి మోసాలకు పాల్పడినట్లు అనుమానం హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున సాగుతున్న అంతర్రాష్ట్ర అండాల అక్రమ సేకరణ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి నుంచి అండాలను సేకరించి ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లకు అమ్ముకుంటున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 43 మంది మహిళలకు విముక్తి కల్పించారు. ముఠాకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. బేగంపేట్, సరూర్‌నగర్ పోలీసులు, మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ప్రకాశ్ నగర్, బేగంపేట్, ఎర్రగడ్డ, సరూర్‌నగర్, గోపాలపురం ప్రాంతాల్లోని పలు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి పేద మహిళలను ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసుల



విచారణలో తేలింది. ఒక్కో అండం సేకరణకు రూ.20,000 నుంచి రూ.30,000 వరకు ఇస్తామని ఆశ చూపి వారిని హైదరాబాద్‌కు రప్పిస్తున్నారు. ఇక్కడ అద్దె ఇళ్లలో ఉంచి, ఫెర్టిలిటీ సెంటర్లకు అనుసంధానం చేస్తున్నారు. అండాల సేకరణ కోసం మహిళలకు బలవంతంగా హార్మోన్ల ఇంజెక్షన్లు, మందులు ఇస్తున్నట్లు బాధితులు పోలీసులకు తెలిపారు.దాడుల సమ యంలో పోలీసులు హార్మోన్ల ఇంజెక్షన్లు, సిరంజిలు, మాత్రలతో పాటు కీలకమైన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకు న్నారు. ఈ రాకెట్ ప్రధాన నిర్వాహకుడిగా అమిత్ శర్మ (44), మహిళలను రిక్రూట్ చేసే సహ నిర్వాహకురాలిగా నిక్కత్ పర్వీన్ (31)తో పాటు ఏజెంట్లు, ఏఆర్‌టీ బ్యాంక్ మేనేజర్ సహా మొత్తం తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు అమిత్ శర్మ ప్రకాశ్ నగర్‌లో రూ.50,000 అద్దె చెల్లిస్తూ రెండేళ్లుగా ఈ కార్య కలాపాలు సాగిస్తున్నట్లు గుర్తించారు.మహిళల పేరుతో నకిలీ ఆధార్ కార్డులు, అఫిడవిట్లు, అంగీకార పత్రాలు సృష్టించి ఈ దందా నడుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నా రు. ఈ రాకెట్ వెనుక ఉన్న ఐవీఎఫ్ సెంటర్లు, ఏఆర్‌టీ బ్యాంకుల పాత్రపై కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై బేగంపేట్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లలో మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) రెగ్యులేషన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరిగింది.

గ్రామాలకు విస్తరించిన రియల్ దందా సాగు భూముల్లో వెలుస్తున్న ప్లాట్లు

హైదరాబాద్ :పట్టణాల్లో పెరుగుతున్న జనాభా అవసరాలకు తగిన వసతుల కల్పన కష్టసాధ్యమవుతోంది. దీంతోపాటు పట్టణాల విస్తీర్ణం పెరుగుతుండటంతో వాటి సమీపంలోని గ్రామాల్లో భూముల ధరలకు రెక్కలొస్తున్నాయి. దీన్ని ఆసరాగా పలువురు ముందస్తుగా తక్కువ ధరకు స్థలాలను కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. అయితే కొనుగోలు చేస్తున్న వాటిల్లో ఎక్కువగా సాగు భూములే ఉండటంతో పలు ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాటిని ప్లాట్లుగా విభజించి విక్రయాలు జరుపుతున్నారు. వాటిని కొనుగోలు చేసిన వారికి భవిష్యత్తులో చిక్కులు ఎదురయ్యే అవకాశముంది.సాగు భూముల్లో వెలుస్తున్న ప్లాట్లుకాగజ్‌నగర్ మండలంలోని వల్లకొండ పంచాయతీ నామానగర్ సమీపంలో వ్యవసాయ భూమిని మూడేళ్ల కిందట కౌటాల మండలానికి చెందిన ఓ నాయకుడు



కొనుగోలు చేశారు. ఆ భూమిని ఇటీవలే ప్లాట్లుగా విభజించి సిమెంట్ పోల్స్?తో హద్దులను ఏర్పాటు చేశారు. ఆ ప్లాట్లను కొనుగోలు చేసిన ఒకరిద్దరు ఇంటి నిర్మాణాలకు ఇటుక కూడా తెచ్చుకున్నారు. కాగజ్‌నగర్-పెంచికల్‌పేట్ మెయిన్‌రోడ్ పక్కనే ఉండటంతో ఇక్కడ ఫుల్ డిమాండ్ ఉంది. ఈ ప్రాంతంలో గుంట విస్తీర్ణానికి రూ.2 లక్షల ధర పలుకుతోంది. నిబంధనలు యథేచ్ఛగా తుంగలోతొక్కి ప్లాట్ల దందా కొనసాగిస్తున్నప్పటికీ రాజకీయనాయకుల అండదండలతో చర్యలకు రెవెన్యూ అధికారులు సాహసించలేక పోతున్నారు.యాజమాన్య బదిలీ కాదని తెలిసినాకాగజ్‌నగర్ మండలంలోని ఉమ్మడి నఖ్రుల్‌నగర్ పంచాయతీ గ్రామాల్లోని బెంగాలీలకు పునరావాసం కింద రాష్ట్ర ప్రభుత్వం సాగు భూములను సమకూర్చింది.తక్కువ ధరకు కొనుగోలు చేసి, కొంత మంది స్థిరాస్తి దందాను కొనసాగిస్తున్నారు. అయితే ఈ భూములకు పట్టా ట్రాన్స్ఫర్ కాదని తెలిసి కూడా ఇంటి నిర్మాణాలకు ఏమి కాదనే ధీమాలో పలువురు కొనుగోలు చేస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే రైతాంగానికి తీరని నష్టం

మహబూబ్ నగర్ : ఎల్ నినో పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ఆరోపించారు. జిల్లాలోని నవాబ్ పేట మండలం అమ్మాపూర్ గ్రామంలో మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎండిన పంటలను పరిశీలించి, రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలు కరువు వచ్చినా తట్టుకునే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను డిజైన్ చేసిందని వెల్లడించారు. ఇందులో భాగంగా కాళేశ్వరాన్ని నిర్మించి లక్షలాధి ఎకరాలకు నీరందించారని గుర్తు చేశారు. పంటలు వేసుకున్న రైతులకు నీరందించక, కరెంటు ఇవ్వక కాంగ్రెస్ తీరని నష్టం చేస్తుందని విమర్శించారు. ఎండిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయకపోవడం వల్లే ఈ ప్రాంత రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నవాబ్ పేట లో వందల ఎకరాలు ఎండిపోతే కరువు మండలంగా ప్రకటించలేదని విమర్శించారు. నవాబ్ పేట, మిడ్జిల్ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



యాదాద్రి జిల్లాలో దారుణం.. కిలో బంగారం కోసం వ్యక్తి హత్య..



యాదాద్రి భువనగిరి, నవంబర్ 1: జిల్లాలో దారుణ హత్య ఘటన తీవ్ర కలకలం రేపింది. చౌటుప్పల్ మున్సి పాలిటీ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలో జోగిని రాళ్లబండి సుధాకర్ (48)ను గుర్తుతెలియని దుండగులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. సుధాకర్ స్వామిని కాళ్లు, చేతులు కట్టేసి హతమార్చిన నిందితులు.. అనంతరం ఆయన వద్ద ఉన్న భారీ మొత్తంలో బంగారు, వెండి ఆభరణాలను దోచుకుని పరారయ్యారు. సుమారు కిలో బంగారం, అర కిలో వెండి ఆభరణాలను అపహరించడంతో పాటు, మృతుడికి చెందిన కారును సైతం తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలకు దారితీయడంతో పాటు జిల్లావ్యాప్తంగా సంచలనంగా మారింది.హత్య అనంతరం స్వామి కారుతో పరారైన నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అస్సాంకు చెందిన దుండగులుగా గుర్తించిన పోలీసులు.. వారు కారులో వెళ్తున్న క్రమంలో సిద్దిపేట సమీపంలో అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు హత్య జరిగిన విషయం తెలుసుకున్న ఎస్పీ అక్షాంష్ యాదవ్ సంఘటన స్థలాన్ని పరిశీలించి ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. హత్యకు గల అసలు కారణాలు ఏమిటి? నిందితులు సుధాకర్‌ను ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు? దోపిడీ కోసమే ఈ ఘాతుకానికి పాల్పడ్డారా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టే అవకాశం ఉంది. భారీ మొత్తంలో ఆభరణాల అపహరణ, మృతుడిని కాళ్లు చేతులు కట్టేసి హతమార్చిన తీరు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

సన్నబియ్యం ధరలకు కళ్లెం.. తెలంగాణలో గరిష్ఠ ధరలను ఖరారు చేసిన ప్రభుత్వం

హైదరాబాద్:

తెలంగాణలో సన్న బియ్యం ధరల నియంత్రణకు చర్యలు రకాలను బట్టి గరిష్ఠ చిల్లర ధరలను ఖరారు చేసిన ప్రభుత్వం నిర్ణీత ధరల కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక కూకట్‌పల్లిలో తనిఖీలు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులుప్రతి దుకాణంలోనూ ధరల పట్టిక తప్పనిసరి తెలంగాణలో సన్న బియ్యం ధరల పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. మిల్లర్లు, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి, అక్రమ నిల్వల ద్వారా ధరలను పెంచుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ రంగంలోకి దిగింది. వినియోగదారులపై అదనపు భారం పడకుండా వివిధ రకాల సన్న బియ్యంపై గరిష్ఠ చిల్లర ధరలను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది.శనివారం మిల్లర్లు, వ్యాపారులతో



నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ధరలను ఖరారు చేశారు. తాజా నిర్ణయం ప్రకారం.. బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యం కిలోకు గరిష్ఠంగా రూ.66, తెలంగాణ సోనా, ఆర్ఎన్ఆర్ రకం రూ.74, అలాగే హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకాలను రూ.79 మించి విక్రయించకూడదు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధరల పట్టికను ప్రతి దుకాణంలోనూ వినియోగదారులకు కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఇటీవల మార్కెట్‌లో నాణ్యమైన సన్నబియ్యం కిలో రూ.75 నుంచి రూ.95 వరకు విక్రయిస్తున్న నేపథ్యంలో, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో తూకంలో తేడాలు, ఎంఆర్‌పీ స్టిక్కర్ల ట్యాంపరింగ్ వంటి ఉల్లంఘనలపై ఆరు కేసులు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 420తో పాటు నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

టీమిండియాకు వజ్రంలాంటోడు దొరికాడు



న్యూజిలాండ్ పర్యటనలో టీమిండియా యువ ఆటగాళ్లు అంచనాలకు మించి రాణిస్తూ క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా యువ ఆల్‌రౌండర్ నమన్ ధీర్ తన అద్భుతమైన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇప్పటివరకు జరిగిన రెండు టీ20 మ్యాచ్‌లలో నమన్ బ్యాట్‌తో తన సత్తాను చాటాడు, మూడో టీ20లోనూ తన జోరును కొనసాగించేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో, టీమిండియా మాజీ కెప్టెన్ అజింక్య రహానే యువ ఆటగాళ్ల ప్రదర్శనపై కీలక వ్యాఖ్యలు చేశారు. సోనీ లివ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన నమన్ ధీర్, అభిషేక్ శర్మల గురించి ప్రస్తావించారు.నమన్ ధీర్ ప్రదర్శన పట్ల రహానే ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. నమన్ ధీర్ రూపంలో భారత్‌కు ఒక అరుదైన వజ్రం దొరికిందని రహానే కొనియాడారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా ఉండే నమన్ ధీర్ మైండ్‌సెట్ తనకు బాగా నచ్చిందని ఆయన అన్నారు. నిజంగా అతడి రూపంలో భారత జట్టుకు ఒక వజ్రం లాంటి ప్లేయర్ దొరికాడని, మునుముందు మ్యాచుల్లో అతడు గొప్ప ఫినిషర్‌గా ఎదుగుతాడని, అంతేకాకుండా మంచి ఆల్‌రౌండర్‌గా తనవంతు టీమిండియాకు కృషి చేస్తాడని రహానే విశ్వాసం వ్యక్తం చేశారు. నమన్ నిలకడైన ప్రదర్శన జట్టుకు ఎంతో ఉపయుక్తమని ఆయన అభిప్రాయ పడ్డారు.అతను అన్న మాటలు గుర్తొచ్చాయి.. అందుకే అంతగా కసిగా చితక్కొట్టా..!ఇక, మూడో టీ20లో మరో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రదర్శన పైన అందరి కళ్ళు ఉన్నాయని రహానే పేర్కొన్నారు. ఇప్పటివరకు తొలి రెండు మ్యాచ్‌లలో నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించిన భారత్, ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని బలంగా భావిస్తోంది. సిరీస్ విజయం కోసం అభిషేక్ శర్మ భారీ ఇన్నింగ్స్ ఆడాలని రహానే కోరుకున్నారు. అతడు మంచి ఫామ్‌లో ఉన్నాడని, అయితే ఈ టూర్‌లో ఇంకా అతని నుంచి బెస్ట్ పెర్ఫార్మెన్స్ రాలేదని రహానే అన్నారు. అభిషేక్ శర్మ ఆరంభంలోనే పరుగులు సాధిస్తే టీమిండియాకు చాలా మంచిదని, అది జట్టుకు బలమైన పునాది వేస్తుందని ఆయన చెప్పారు. సంజు కూడా మంచి టచ్‌లో ఉన్నారని, తొలి టీ20లో ఇప్పటికే కీలక ఇన్నింగ్స్ ఆడాడని రహానే గుర్తుచేశారు. ఇప్పుడు అభిషేక్ శర్మ కూడా 50కి పైగా పరుగులు సాధిస్తే భారత్‌కు తిరుగు ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా నమన్ ధీర్ నుంచి మరోసారి మంచి నాక్ ఆశిస్తున్నానని రహానే పేర్కొన్నారు.కాగా, వెల్లింగ్టన్ వేదికగా జరిగే మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా గెలిచి మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు, సిరీస్‌ను నిలబెట్టుకోవాలని న్యూజిలాండ్ కూడా తీవ్రంగా ప్రయత్నించే అవకాశం ఉంది. దీంతో మూడో టీ20 హోరాహోరీగా జరిగే అవకాశం ఉంది, ఈ మ్యాచ్‌లలో యువ ఆటగాళ్ల ప్రదర్శన కీలకం కానుంది. రహానే వ్యాఖ్యలు యువ ఆటగాళ్లకు మరింత ప్రోత్సాహాన్ని అందించనున్నాయి.

ఆన్‌లైన్ మోసాల్లో డబ్బులు కోల్పోయారా..? ప్రతీఒక్కరికీ రూ.25 వేలు.



డిజిటల్ బ్యాంకింగ్ మోసాలకు గురైనవారికి ఊరటనిచ్చేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. 2027 జనవరి 1వ తేదీ నుంచి కొత్త రూల్స్ తీసుకురానుంది. డిజిటల్ బ్యాంకింగ్ మోసాలకు గురైనవారిని ఆదుకోనుంది. ఇందుకోసం బాధితులకు పరిహారం అందించనుంది. బాధితులు తాము నష్టపోయిన సొమ్ములో 85 శాతం వరకు పరిహారం పొందవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఈ రూల్స్ వచ్చే ఏడాది జనవరి నుంచి అమల్లోకి వస్తాయి. ఈ నిబంధనలు ఒక సంవత్సరం పాటు అమల్లో ఉంటాయి. డిజిటల్ మోసాలకు గురై బ్యాంక్ అకౌంట్లలోని సొమ్మును కోల్పోయినప్పుడు ఫిర్యాదులకు సంబంధించి కస్టమర్ బాధ్యతను నిరూపించాల్సిన భారాన్ని కూడా బ్యాంకులకు ఆర్బీఐ అప్పగించింది.ఎంతవరకు పరిహారం పొందవచ్చు..?సైబర్ నేరాల వల్ల రూ.50 వేలలోపు మోసపోయిన సమయంలో బాధితులకు ఈ పరిహారం అందుతుంది. 85 శాతం వరకు లేదా రూ.25 వేల వరకు.. ఈ రెండింటిల్లో ఏది తక్కువ విలువైతే అంత సొమ్ము పరిహారంగా అందిస్తారు. అయితే జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఇది అందిస్తారు. ప్రతీసారి జరిగే సైబర్ మోసాలకు వర్తింపచేయరు. రికవరీ అయిన మొత్తాన్ని తీసివేసిన తర్వాత మీరు కోల్పోయిన నష్టంలో 85 శాతం లేదా రూ.25 వేలల్లో ఏది తక్కువ మొత్తం అయితే అంత అందుతుంది. ఉదాహరణకు చూస్తే ఒక వ్యక్తి రూ.40 వేలు నష్టపోతే ఎలా లెక్కిస్తారంటే.. 85 శాతం అంటే రూ.34 వేలు అవుతుంది. కానీ ఆర్బీఐ గరిష్ట పరిమితిని రూ.25 వేలు మాత్రమే నిర్ణయించింది. దీంతో రూ.25 వేలు మాత్రమే అందుతాయి. రూ.20 వేలు కోల్పోయిన సమయంలో బ్యాంక్ రూ.10 వేలు రికవరీ చేస్తే.. నికర నష్టం రూ.10 వేలు అవుతుంది. అప్పుడు 85 శాతం చొప్పున అంటే రూ.8,500 పరిహారం అందుతాయి. రూ.50 వేలకు మించి కోల్పోతే ఈ జాబితాలో రావు
నష్టపరిహారం ఎవరు చెల్లిస్తారు..?నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యతను బ్యాంకులకు ఆర్బీఐ అప్పగించింది. కస్టమర్ ఫిర్యాదు చేసిన తర్వాత విచారణ జరపాలి. అనంతరం రికవరీ చేసిన సొమ్మును సర్దుబాటు చేసిన తర్వాత పరిహారాన్ని లెక్కించి అకౌంట్లో జమ చేయాలి. బ్యాంకులు ఈ పరిహారం చెల్లించినా.. ఆ తర్వాత దీనిని బ్యాంకులు, ఆర్బీఐ పంచుకుంటాయి. అయితే పరిహారం అందుకోవాలంటే మోసం జరిగిన ఐదు

: ఆస్ట్రేలియా ఆధిపత్యానికి చెక్.. ర్యాంకింగ్స్‌లో దుమ్ములేపిన సౌతాఫ్రికా



టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యానికి సౌతాఫ్రికా బ్రేక్ వేసింది. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ మైదానంలో జరిగిన మూడో టెస్టులో కంగారూలను 176 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఒక దశలో మ్యాచ్‌పై పూర్తి పట్టుతో కనిపించిన ఆస్ట్రేలియాకు సౌతాఫ్రికా బౌలర్లు ఊహించని షాక్ ఇచ్చారు. 288 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఆసీస్ కేవలం 111 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌ను సౌతాఫ్రికా 2-1తో కైవసం చేసుకుంది. అంతేకాదు, ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కూడా దక్కించుకుంది.2018 నాటి వివాదాస్పద మైదానంలో చారిత్రక విజయంఈ మ్యాచ్‌కు న్యూలాండ్స్ మైదానం మరో ప్రత్యేకతను తీసుకొచ్చింది. 2018లో ఇదే వేదికపై ఆస్ట్రేలియా జట్టుకు సంబంధించిన బాల్ ట్యాంపరింగ్ వివాదం ప్రపంచ క్రికెట్‌ను కుదిపేసింది. ఆ ఘటన తర్వాత దాదాపు ఎనిమిదేళ్లకు ఇరు జట్లు మళ్లీ ఇక్కడ టెస్ట్ మ్యాచ్ ఆడాయి. ఈసారి మాత్రం ఆస్ట్రేలియాకు చేదు అనుభవం ఎదురైంది. నిర్ణయాత్మక మూడో టెస్టులో సౌతాఫ్రికా చివరి రోజు అద్భుతంగా పోరాడి మ్యాచ్‌ను తనవైపు తిప్పుకుంది. దీంతో సిరీస్‌తో పాటు టెస్ట్ క్రికెట్‌లో నంబర్ 1 స్థానాన్ని కూడా అందుకుంది.111 పరుగులకే కంగారూల ప్యాకప్288 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. మాట్ రెన్షా పరుగుల ఖాతా తెరవకుండానే రబాడ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. మార్నస్ లబుషేన్ 4, ట్రావిస్ హెడ్ 14, జోష్ ఇంగ్లిస్ 4, అలెక్స్ క్యారీ 2 పరుగులకే అవుటయ్యారు. కూపర్ కొన్నోలీ, మిచెల్ స్టార్క్ డకౌట్ అయ్యారు. దీంతో ఆసీస్ ఓటమి దిశగా సాగింది. కామెరాన్ గ్రీన్ 27 పరుగులు, కెప్టెన్ పాట్ కమిన్స్ 11 పరుగులు చేశారు. నాథన్ లయన్ 33 పరుగులతో నాటౌట్‌గా నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడు.
హార్మర్ స్పిన్‌కు ఆసీస్ బ్యాటర్లు బోల్తా
సౌతాఫ్రికా విజయంలో సైమన్ హార్మర్ కీలక పాత్ర పోషించాడు. తన స్పిన్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ఇబ్బంది పెట్టి 21.1 ఓవర్లలో కేవలం 16 పరుగులే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. కగిసో రబాడ మూడు వికెట్లు తీసి ఆసీస్ పతనాన్ని వేగవంతం చేశాడు. చివరికి

ఫ్లిప్‌కార్ట్‌లో చీర రిటర్న్ చేయబోయి భారీ మోసం.



ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండకపోతే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుని భారీగా డబ్బు నష్టపోయే ప్రమాదం ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని ఓ మహిళకు ఇలాంటి చేదు అనుభవమే ఎదురైంది. ఫ్లిప్‌కార్ట్‌లో కొనుగోలు చేసిన చీరను తిరిగి ఇచ్చి డబ్బులు పొందాలనుకున్న ఆమె.. సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకుని ఏకంగా రూ.99,518 కోల్పోయింది. అసలు ఏం జరిగిందంటే? రూ.674 చీర కొనుగోలు.. రీఫండ్ కోసం ఎదురుచూపులు:ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా జిల్లాకు చెందిన ఆకాంక్ష అనే మహిళ ఫ్లిప్‌కార్ట్‌లో రూ.674 విలువైన చీరను కొనుగోలు చేసింది. అయితే ఆ చీర ఆమెకు నచ్చకపోవడంతో తిరిగి ఇచ్చి డబ్బులు పొందాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం రిటర్న్ రిక్వెస్ట్ పెట్టింది. ఏడు రోజులు గడిచినా ఆమె ఖాతాలో రీఫండ్ డబ్బులు జమ కాలేదు. దీంతో ఆర్డర్‌కు సంబంధించిన నంబర్‌కు ఫోన్ చేసి తన డబ్బుల గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించింది. ఇదే ఆమెకు పెద్ద సమస్యగా మారింది.స్క్రీన్ షేర్ చేయించుకుని.. ఖాతా ఖాళీ!రీఫండ్ ఇప్పిస్తామని చెప్పిన సైబర్ నేరగాళ్లు ఆమెను నమ్మించారు. డబ్బులు తిరిగి రావాలంటే మొబైల్ స్క్రీన్‌ను షేర్ చేయాలని, ఫోన్‌కు వచ్చిన గిఫ్ట్ కార్డు కూపన్‌ను ఓపెన్ చేయాలని సూచించారు. వారి మాటలు నమ్మిన ఆకాంక్ష అలా చేయడంతో నేరగాళ్లు ఆమె మొబైల్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు సమాచారం. ఆ తర్వాత ఆమె బ్యాంకు ఖాతా నుంచి విడతల్లో డబ్బులు మాయమయ్యాయి. మొదటిసారి రూ.10,000, రెండోసారి రూ.10,000, మూడోసారి రూ.19,999, నాలుగోసారి రూ.55,000, ఐదోసారి రూ.4,495 చొప్పున డబ్బులు కట్ అయ్యాయి.మొత్తంగా రూ.99,518 ఆమె ఖాతా నుంచి మాయమయ్యాయి. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించిన ప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది.పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన విషయం తెలిసిన వెంటనే ఆమె తన తండ్రికి సమాచారం ఇచ్చింది. ఇద్దరూ బ్యాంకుకు వెళ్లేలోపే బ్యాంకు మూసివేసినట్లు సమాచారం. ఈ ఈ లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. సాయంత్రం ఖాతాలోని బ్యాలెన్స్‌ను పరిశీలించిన ప్పుడు డబ్బులు పోయిన విషయం తెలిసి ఆమె షాక్‌కు గురైంది.పెళ్లి కోసం దాచిన డబ్బుల:ఆకాంక్ష కుటుంబం ఆమె పెళ్లి ఖర్చుల కోసం ఇంట్లో సబ్‌మెర్సిబుల్ వాటర్ పంపు ఏర్పాటు చేసుకోవడం కోసం కష్టపడి డబ్బులు దాచుకుంది. ఆ మొత్తమే సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డబ్బులు పోయిన ఘటనపై కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదుపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపినట్లు తెలుస్తోంది.

8 బంతుల్లో 4 పరుగులు.. ఆ ట్రిక్ మిస్ అయిందిగా.



న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-0 ఆధిక్యంలో ఉంది. రెండో టీ20లో టీమిండియా విజయం సాధించినా.. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి మాత్రం బ్యాటింగ్‌లో పెద్దగా అవకాశం దక్కలేదు. కేవలం 8 బంతులు ఎదుర్కొన్న వైభవ్ 4 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. వైభవ్ ఒక్క బౌండరీ కూడా కొట్టలేకపోయాడు. కొత్త పరిస్థితుల్లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో అతడిలో కొంత ఆందోళన కనిపించిందని భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విశ్లేషించాడు.వైభవ్ వరుసగా 8 బంతులు ఎదుర్కొన్నా షాట్లలో సరైన టైమింగ్ కనిపించలేదని అశ్విన్ పేర్కొన్నాడు. అలాంటి సమయంలో ప్రతి బంతినీ బౌండరీకి తరలించాలనే ఆలోచనకు బదులుగా స్ట్రైక్ రొటేట్ చేయాలని వైభవ్‌కు సూచించాల్సిందని తెలిపాడు.ఎక్కువమంది చదివినది: ×చీణ జం ర్రీ: కివీస్‌తో వన్డే సిరీస్.. బుల్లెట్ షాట్లతో కోహ్లీ లోడింగ్.. రోకో జోడీ బయల్దేరేది ఎప్పుడంటే?"వైభవ్ ప్రశాంతంగా కనిపించలేదు. అతడికి స్ట్రైక్ రొటేట్ చేయమని చెప్పాల్సింది. ఆ ట్రిక్ మిస్ అయింది" అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో చెప్పాడు.యువ ఆటగాడికి ఇదొక విలువైన పాఠం..వైభవ్‌కు ఈ ఇన్నింగ్స్ ఒక మంచి పాఠంగా ఉపయోగపడుతుందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. విదేశీ పర్యటనల్లో పరిస్థితులను అర్థం చేసుకోవడం యువ బ్యాటర్‌కు అంత సులభం కాదని చెప్పాడు.ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు జింబాబ్వే టూర్‌లో కూడా వైభవ్ సీనియర్ టీమిండియాతో అనుభవం సంపాదిస్తున్నాడని గుర్తు చేశాడు. ఇలాంటి ప్రతి మ్యాచ్ అతడి ఎదుగుదలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నాడు.వైభవ్‌పై తొందర అవసరం లేదు..వైభవ్‌ను వెంటనే ప్రతీ మ్యాచ్‌లో ఆడించాలనే ఒత్తిడి టీమ్ మేనేజ్‌మెంట్‌పై ఉండకూడదని అశ్విన్ స్పష్టం చేశాడు. సంజూ శాంసన్ (ఫొటో ఐబీ ఫొటోఎంశీఅ), అభిషేక్ శర్మ వంటి ఆటగాళ్లు

మీ డబ్బు డబుల్ అవ్వాలా.. కేంద్రం తెచ్చిన ఈ సూపర్ స్కీమ్‌లో పెట్టుబడితో అదిరే లాభాలు..



నేటి రోజుల్లో కేవలం డబ్బు సంపాదించడమే కాదు.. కష్టపడి సంపాదించిన రూపాయిని సరైన మార్గంలో పొదుపు చేయడం కూడా ఎంతో ముఖ్యం. చాలామంది స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్లలో ఉండే రిస్క్ చూసి అటువైపు వెళ్లడానికి భయపడుతుంటారు. పైసా నష్టం లేకుండా, ప్రభుత్వ గ్యారెంటీతో కూడిన సురక్షితమైన రాబడిని కోరుకునే వారికి పోస్టాఫీస్ అందిస్తున్న కిసాన్ వికాస్ పత్ర ఒక అద్భుతమైన మార్గంగా నిలుస్తోంది. కేవలం రూ. 1,000 నుంచే ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉండటంతో సామాన్యులకు ఇది చక్కటి ఆర్థిక రక్షణ కల్పిస్తోంది. కిసాన్ వికాస్ పత్ర అనేది కేంద్ర ప్రభుత్వ మద్దతుతో నడిచే పాపులర్ చిన్న పొదుపు పథకం. ప్రస్తుత త్రైమాసికానికి ఈ పథకంపై కేంద్ర ప్రభుత్వం వార్షికంగా 7.5 శాతం స్థిర వడ్డీని అందిస్తోంది. ఈ వడ్డీ రేటు ప్రకారం.. ఇందులో ఇన్వెస్ట్ చేసిన మొత్తం 115 నెలల్లో (అంటే సరిగ్గా 9 సంవత్సరాల 7 నెలల్లో) రెట్టింపు అవుతుంది. దీర్ఘకాలిక లక్ష్యాల కోసం, పిల్లల ఉన్నత చదువులు లేదా భవిష్యత్తు అవసరాల కోసం రిస్క్ లేకుండా పొదుపు చేయాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.లెక్కలు ఇలా..రూ.50,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 1,00,000రూ.1,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 2,00,000రూ.5,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 10,00,000రూ. 1,000 నుంచే ప్రారంభం.. గరిష్ట పరిమితి లేదు..ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 1,000 కాగా, ఆపై రూ.100 గుణిజాల్లో ఎంతైనా జమ చేసుకోవచ్చు. అత్యంత ఆకర్షణీయమైన విషయం ఏమిటంటే.. ఇందులో పెట్టుబడి పెట్టడానికి ఎలాంటి గరిష్ట పరిమితి లేదు. మీ ఆర్థిక స్తోమతను బట్టి లక్షల్లోనైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఈ ఖాతాను సింగిల్ ఖాతాగా లేదా గరిష్టంగా ముగ్గురు పెద్దలు కలిసి జాయింట్ ఖాతాగానూ ప్రారంభించవచ్చు. అలాగే 10 ఏళ్లు పైబడిన పిల్లల పేరు మీద గార్డియన్ల పర్యవేక్షణలో కూడా ఖాతా తెరిచే వెసులుబాటు ఉంది.
మధ్యలోనే డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చా?
మెచ్యూరిటీ కంటే ముందే అత్యవసరంగా డబ్బు అవసరమైతే ఏంటనే సందేహం చాలామందికి ఉంటుంది. కేవీపీ ఖాతా ప్రారంభించిన తర్వాత రెండున్నర సంవత్సరాలు పూర్తయితే, నిర్దేశిత నిబంధనలకు లోబడి ఖాతాను క్లోజ్ చేసుకుని అసలు, వడ్డీని విత్‌డ్రా చేసుకునే సదుపాయం కల్పించారు. అంతేకాకుండా ఏదైనా అత్యవసర సమయాల్లో బ్యాంకుల నుంచి పర్సనల్ లేదా బిజినెస్ లోన్లు పొందేందుకు ఈ కేవీపీ సర్టిఫికేట్‌ను పూచీకత్తుగా కూడా ఉపయోగించుకోవచ్చు.పెట్టుబడి పెట్టే ముందు తెలుసుకోవాల్సిన నిబంధనలు
చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లను కేంద్ర

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



3 వేల మంది న్యాయ సలహాదారులా.. స్వచ్ఛంద ఉద్యమం చేపట్టనున్న ధనుష్

తమిళనాడు రాజకీయాల గురించి ఇప్పుడు ఆసక్తికర చర్చ నడుస్తుంది. ఇటీవలే సొంతంగా పార్టీ ప్రారంభించి అఖండమైన మేజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు విజయ్ దళపతి. ఇప్పుడు ఆయన దారిలో మరో హీరో ధనుష్ సైతం నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఈ హీరో త్వరలోనే రాజకీయ ప్రవేశం చేయనున్నారనే ప్రచారం తమిళనాడు సినీ వర్గాల్లో జోరుగా సాగుతుంది. ఇప్పటివరకు ఈ విషయం పై అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ నెట్టింట మాత్రం రోజుకో వార్త హల్చల్ చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా మరో న్యూస్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ప్రస్తుతం వినిపిస్తున్న టాక్ ప్రకారం ధనుష్ అభిమాన సంఘాన్ని స్వచ్ఛంద సంస్థగా మార్చి రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది న్యాయసలహాదారులను నియమించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆన స్వచ్ఛంద సంస్థ 234 నియోజకవర్గాల కోసం ఏసీ సౌకర్యాలతో కూడిన ట్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతుందని ప్రచారం జరుగుతుంది.అభిమాన సంఘం ఒక స్వచ్ఛంద సంస్థగా రూపాంతరం చెందుతున్న నేపథ్యంలో, రాజకీయ మార్గంలో భవిష్యత్తులో తలెత్తే న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడానికి ఈ న్యాయ సలహాదారులను నియమించనున్నట్లు సమాచారం. మొత్తం 234 నియోజకవర్గాల్లోనూ వీరిని నియమిస్తే, ప్రతి నియోజకవర్గానికి పెద్ద సంఖ్యలో న్యాయ సలహాదారులు అందుబాటులో ఉంటారని అంటున్నారు. భవిష్యత్తులో ధనుష్ స్వచ్ఛంద సంస్థ కార్యనిర్వాహకులపై ఉన్న కేసులను పరిష్కరించడంలో, నిరసనల సమయంలో తలెత్తే చట్టపరమైన సమస్యలలో, స్థానిక సమస్యలలో వారు సహాయపడవచ్చని రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది. ఇటీవల, ధనుష్ స్వచ్ఛంద సంస్థ వరుసగా అనేక చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా, అక్టోబర్ 15, 2026న, ఫ్యాన్ క్లబ్‌ను స్వచ్ఛంద సంస్థగా మార్చి, ఒక జెండా , లోగోను ఆవిష్కరించారు.ని తర్వాత, అక్టోబర్ 18, 2026న జరిగిన మహిళా బృంద నిర్వాహకుల సమావేశంలో పాల్గొన్న 3,000 మందికి పైగా మహిళా నిర్వాహకులకు ఒక్కొక్కరికి 20 గ్రాముల వెండి దీపాన్ని బహూకరించారు. దీని తర్వాత, జనవరి 2027 నుండి మొత్తం 234 నియోజకవర్గాలలో 10వ, ప్లస్ 2 విద్యార్థుల కోసం ఏసీ సౌకర్యాలతో ఉచిత ట్యూషన్ కేంద్రాలను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు ప్రకటించారు. దీనిలో భాగంగా, ఆయన ఢిల్లీలోని ప్రముఖులను కలిశారని, కొత్త పార్టీకి పేరు నమోదు చేశారని వార్తలు వస్తున్నాయి. అయితే, వీటిలో ఏదీ అధికారికంగా ధృవీకరించబడలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్, రాజకీయాల్లోకి ప్రవేశించడానికి ముందు, తన అభిమాన సంఘాలను 'విజయ్ మక్కల్ ఉద్యమం'గా మార్చి ప్రతి జిల్లాలో సంక్షేమ సహాయం అందించారు. ఆ తర్వాత, ఆయన పార్టీని ప్రారంభించి, తాను పోటీ చేసిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. ధనుష్ కూడా అభిమాన సంఘాన్ని ఒక ఉద్యమంగా మార్చడం, నియోజకవర్గాల వారీగా నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం, ప్రజా సంక్షేమ పనుల్లో నిమగ్నమవడం వంటి అదే మార్గాన్ని అనుసరించడం ప్రారంభించారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. తన రాజకీయ ప్రవేశంపై ధనుష్ ఇప్పటివరకు స్పందించలేదు.



11 సినిమాలతో మొదలై.. స్పెషల్ సాంగ్స్‌తో సెన్సేషన్..

సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయంతో గుర్తింపు తెచ్చుకునే హీరోయిన్లు కొందరైతే.. గ్లామర్‌తో పాటు స్పెషల్ సాంగ్స్ ద్వారా భారీ క్రేజ్ సంపాదించుకునే భామలు మరికొందరు. ముఖ్యంగా ఒకప్పుడు హీరోయిన్‌గా సినిమాలు చేసినప్పటికీ, ఆ తర్వాత ఐటమ్ సాంగ్స్‌తో ప్రేక్షకులకు మరింత దగ్గరైన నటీమణులు చాలామంది ఉన్నారు. అలాంటి వారిలో బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌటేలా ఒకరు. సినిమాల కంటే ప్రత్యేక పాటలు, గ్లామరస్ లుక్స్, సోషల్ మీడియా పోస్టులతో ఎక్కువగా వైరల్ అవుతుంది. ఊర్వశి రౌటేలా పేరు వినగానే చాలామందికి గుర్తొచ్చేది ఆమె గ్లామరస్ లుక్స్. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ, అందాల పోటీల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది.చిన్న వయసులోనే ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఊర్వశి మిస్ టీన్ ఇండియా టైటిల్‌తో పాటు పలు అందాల పోటీల్లో విజయాలు అందుకుంది. 2015లో మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆమెకు మోడలింగ్ రంగంలో మరిన్ని అవకాశాలు వచ్చాయి. 2013లో వచ్చిన సింగ్ సాబ్ ది గ్రేట్ సినిమాతో ఊర్వశి వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత సనం రే, గ్రేట్ గ్రాండ్ మస్తీ, హేట్ స్టోరీ 4, పాగల్‌పంతీ వంటి సినిమాల్లో నటించింది. అయితే హీరోయిన్‌గా ఆశించిన స్థాయిలో వరుస విజయాలు అందుకోలేకపోయింది. చిన్న వయసులోనే ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఊర్వశి మిస్ టీన్ ఇండియా టైటిల్‌తో పాటు పలు అందాల పోటీల్లో విజయాలు అందుకుంది. 2015లో మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆమెకు మోడలింగ్ రంగంలో మరిన్ని అవకాశాలు వచ్చాయి. 2013లో వచ్చిన సింగ్ సాబ్ ది గ్రేట్ సినిమాతో ఊర్వశి వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత సనం రే, గ్రేట్ గ్రాండ్ మస్తీ, హేట్ స్టోరీ 4, పాగల్‌పంతీ వంటి సినిమాల్లో నటించింది. అయితే హీరోయిన్‌గా ఆశించిన స్థాయిలో వరుస విజయాలు అందుకోలేకపోయింది. హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న సమయంలోనే ప్రత్యేక పాటల్లో కనిపించడం ప్రారంభించింది. హసీనో కా దీవానా, బాస్ పార్టీ, వైల్డ్ సాలా, కల్ట్ మామా వంటి పాటల్లో తన గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా సౌత్ ఇండియన్ సినిమాల్లో చేసిన స్పెషల్ అపియరెన్స్‌లు ఆమెకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. తెలుగు ప్రేక్షకులకు కూడా ఊర్వశి సుపరిచితమే. వాల్తేరు వీరయ్య సినిమాలో బాస్ పార్టీ పాటతో పాటు ఏజెంట్, బ్రో, స్కంద సినిమాల్లో ప్రత్యేక పాటలు, పాత్రల్లో కనిపించింది. బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలోనూ కీలక పాత్ర పోషించి తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఊర్వశి కెరీర్‌ను గమనిస్తే ఆమె కేవలం ఐటమ్ సాంగ్స్‌కే పరిమితం కాలేదని తెలుస్తుంది. జేఎన్‌యూ: జహంగీర్ నేషనల్ యూనివర్సిటీ,





రామ్ చరణ్, సుకుమార్ సినిమా ముహూర్తం ఫిక్స్..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ , సక్సెస్ ఫుల్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ ప్రాజెక్ట్ '=జ 17' (వర్కింగ్ టైటిల్). ఈ సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అప్పట్లో బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించిన 'రంగస్థలం' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న చిత్రం కావడంతో అభిమానుల్లో ఆసక్తి తారాస్థాయికి చేరింది. అంతేకాదు కొన్ని రోజులుగా ఈ మూవీకి సంబంధించి ఎన్నో విషయాలు అటు ఫిల్మ్ వర్గాల్లో, ఇటు సోషల్ మీడియాలో హల్చల్ చేశాయి. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమా ప్రారంభానికి ఎట్టకేలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. నవంబర్ 1న హైదరాబాద్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభం కానుంది. మరుసటి రోజు నుంచే ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు టాక్.కాగా, సినిమా పూజా కార్యక్రమానికి కొన్ని గంటల ముందు దర్శకుడు సుకుమార్ సతీమణి తబిత సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతూ మెగా ఫ్యాన్స్‌లో జోష్ నింపుతోంది. "సుక్కు భార్యగా ఈ ప్రాజెక్ట్ విషయంలో నేను ఎంతగానో గర్వపడుతున్నాను. ఆయన ఈ స్క్రిప్ట్ కోసం పడ్డ కష్టం, వెచ్చించిన సమయం నాకు తెలుసు. అందరికీ ఇష్టమైన ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటం చాలా ప్రత్యేకమైన విషయం. ఈ ప్రయాణం ఎలా సాగుతుందో చూడాలనుకుంటున్నాను" అంటూ తబిత తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చారు. అంతేకాకుండా రామ్ చరణ్, సుకుమార్‌లకు ఎలివేషన్ ఇస్తూ ఆమె షేర్ చేసిన వీడియోకు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ యాడ్ చేయడం విశేషం.ఈ సినిమాకు సంబంధించి టెక్నీషియన్ల విషయంలోనూ ఆసక్తికర మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు సుకుమార్ సినిమాలన్నింటికీ దేవిశ్రీ ప్రసాద్ (ణవజఱ శాతీఱ్రాతీఱయిఎ) సంగీతం అందించగా.. ఈ చిత్రానికి మాత్రం ఆయన స్థానంలో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ బాధ్యతలు చేపట్టారు. మైత్రీ మూవీ మేకర్స్ , సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్



ఆమె అందమే వేరయా.. వయసు పెరుగుతున్న చెక్కు చెదరని సౌందర్యం..

దక్షిణాది సినీ పరిశ్రమలో 'లేడీ సూపర్‌స్టార్'గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న అందాల తార నయనతార గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని లేదు. దశాబ్దాలుగా టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ అనే తేడా లేకుండా అన్ని భాషల్లోనూ స్టార్ హీరోల సరసన నటిస్తూ తన హవా కొనసాగిస్తున్నారు. కేవలం సినిమాల పరంగానే కాకుండా, సోషల్ మీడియాలోనూ ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నయన్.. తన లేటెస్ట్ ఫొటోషూట్స్, వ్యక్తిగత విశేషాలను అభిమానులతో పంచుకుంటూ అభిమానులకు దగ్గరగా ఉంటారు.తాజాగా ఆమె షేర్ చేసిన బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో నయనతార బ్లాక్ కలర్ ఆఫ్-షోల్డర్ డ్రెస్‌లో అత్యంత స్టైలిష్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తున్నారు. లూజ్ హెయిర్‌స్టైల్, సింపుల్ మేకప్ , ఆమె క్యారీ చేసిన విధానం చూస్తుంటే ఫ్యాషన్ ప్రపంచంలో ఆమెకు ఉన్న టేస్ట్ ఎలాంటిదో స్పష్టమవుతుంది. తాజాగా ఆమె షేర్ చేసిన బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో నయనతార బ్లాక్ కలర్ ఆఫ్-షోల్డర్ డ్రెస్‌లో అత్యంత స్టైలిష్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ కుర్రకారును ఫిదా చేస్తున్నారు. లూజ్ హెయిర్‌స్టైల్, సింపుల్ మేకప్ , ఆమె క్యారీ చేసిన విధానం చూస్తుంటే ఫ్యాషన్ ప్రపంచంలో ఆమెకు ఉన్న టేస్ట్ ఎలాంటిదో స్పష్టమవుతుంది. కెమెరా ముందు ఆమె ఇచ్చిన స్టైలిష్ ఫోజులు ఈ పిక్స్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఆమె అందం మరింత రెట్టింపు అవుతోందని, ట్రెండింగ్ లుక్స్‌తో ఆమె యూత్‌కు గట్టి పోటీ ఇస్తున్నారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. మలయాళ చిత్రంతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన నయనతార.. తెలుగులో విక్టరీ వెంకటేష్ సరసన 'లక్ష్మి', 'తులసి', నటసింహం నందమూరి బాలకృష్ణతో 'శ్రీరామరాజ్యం' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు.కెమెరా ముందు ఆమె ఇచ్చిన స్టైలిష్ ఫోజులు ఈ పిక్స్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఆమె అందం మరింత రెట్టింపు అవుతోందని, ట్రెండింగ్ లుక్స్‌తో ఆమె యూత్‌కు గట్టి పోటీ ఇస్తున్నారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. మలయాళ చిత్రంతో తన సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన నయనతార.. తెలుగులో విక్టరీ వెంకటేష్ సరసన 'లక్ష్మి', 'తులసి', నటసింహం నందమూరి బాలకృష్ణతో 'శ్రీరామరాజ్యం' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు.ముఖ్యంగా 'శ్రీరామరాజ్యం' చిత్రంలో సీతాదేవిగా ఆమె నటనా ప్రతిభ ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేసింది. అటు కోలీవుడ్‌లో 'మాయ', 'నానుమ్ రౌడీ దాన్', 'అరమ్' వంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో పాటు ప్రయోగాత్మక చిత్రాలు చేస్తూ తనకంటూ సపరేట్ మార్కెట్ సృష్టించుకున్నారు. కేవలం సౌత్ ఇండస్ట్రీకే పరిమితం కాకుండా, బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ సరసన 'జవాన్' చిత్రంతో హిందీలోనూ గ్రాండ్ ఎంట్రీ ఇచ్చి నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ సృష్టించారు.ముఖ్యంగా 'శ్రీరామరాజ్యం' చిత్రంలో సీతాదేవిగా ఆమె నటనా ప్రతిభ ప్రేక్షకులను

భోజనం చేస్తుంటే ప్రొడక్షన్ బాయ్ వచ్చి అవమానించాడు..



టాలీవుడ్ నటుడు రాజీవ్ కనకాల తన సినీ ప్రస్థానంలోని కొన్ని ఆసక్తికరమైన, కొన్ని షాకింగ్ విషయాలను ఇటీవల పంచుకున్నారు. ముఖ్యంగా, ఆయన తన తొలిరోజు షూటింగ్‌లో ఎదుర్కొన్న అవమానకరమైన సంఘటనను, మహేష్ బాబు పోకిరి సినిమాలో అవకాశం కోల్పోయిన వైనాన్ని వెల్లడించారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ, తన నటన జీవితపు తొలిరోజున ఒక ప్రొడక్షన్ బాయ్ తనను అత్యంత అవమానకరంగా మాట్లాడినట్లు గుర్తు చేసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో, తాను చేతులు కడుక్కుంటుండగా, ఆ ప్రొడక్షన్ బాయ్ "హేయ్, బుద్ధుందా లేదా? నువ్వు ఇక్కడ కూర్చున్నావేంటి? పో ఎహే లే" అని అరిచినట్లు తెలిపారు. అప్పటికి హాస్య నటుడు ఏవిఎస్ కూడా సినీ పరిశ్రమకు కొత్త కావడంతో, ఈ సంఘటనపై ఆయన కూడా ఏమీ మాట్లాడలేకపోయారని రాజీవ్ చెప్పారు. ఈ అనుభవం నటుడిగా తన మొదటిరోజు తనకు ఎదురైన ఒక చేదు జ్ఞాపకమని వివరించారు. అంతేకాకుండా, మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాలో అజయ్ పోషించిన కీలక పాత్రకు తాను మొదట ఎంపికైనట్లు రాజీవ్ కనకాల తెలిపారు. ఈ విషయం తనకు ఇటీవల సోషల్ మీడియా ద్వారానే తెలిసిందని పేర్కొన్నారు. గతంలో తను నటించిన అమ్మాయి బాగుంది సినిమాలో తన పాత్ర మరణించినందున, పోకిరిలో మళ్ళీ అలాంటి పాత్రను చేయకూడదని మహేష్ బాబు స్వయంగా సూచించారని, దీంతో అజయ్‌కు ఆ అవకాశం

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224